ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట
మంగళవారం | 09 సెప్టెంబరు, 2025 | పేజీలు : 08

## ఎరువుల విక్రయ అదనపు కేంద్రాలు ఏర్పాటు



2లో

### ప్రజావాణిలో వచ్చిన ప్రతి దరఖాస్తును

# పరిష్కరించేందుకు చర్యలు

హనుమకొండ కలెక్టర్ స్నేహ శబరీష్

**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన ప్రతి దరఖాస్తు పరిష్కారానికి చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో వివిధ శాఖల జిల్లా అధికారులతో కలిసి ప్రజావాణి కార్యక్రమాన్ని కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలు వివిధ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కు వినతి పత్రాలను అందజేశారు. ప్రజలు వినతి పత్రం అందజేస్తూ తమ సమస్యను పరిష్కరించాలని కోరారు. ప్రతి దరఖాస్తును స్వీకరిస్తూ ప్రజలు తమ సమస్యలను చెప్పగా కలెక్టర్ ఓపిగ్గా వింటూ సమాధానం ఇచ్చారు. వినతి పత్రం స్వీకరించిన వెంటనే సంబంధిత శాఖల అధికారులను సత్వర పరిష్కారానికి చర్యలు చేపట్టాలని కలెక్టర్ అక్కడికక్కడే ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో తమ తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ 150 వినతులను ప్రజలు అందజేశారు. జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి వైవి. గణేష్, డిఆ



ర్డివో మేన శ్రీను, హనుమకొండ, పరకాల ఆర్డీవోలు రాథోడ్ రమేష్, డాక్టర్ నారాయణ, సిపిఓ సత్యనారాయణరెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు, తహసీల్దారులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## అల్లు కనకరత్నంకు కెటిఆర్‌తో కలిసి నివాళులర్పించిన ఎంపి



**ప్రజాపక్షం/వరంగల్ టౌన్ :** బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటి రామారావు, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవి చంద్ర, మాజీ మంత్రులు గంగుల కమలాకర్, గుంటకండ్ల జగదీష్ రెడ్డి తదితరులు అల్లు కనకరత్నం చిత్రపటానికి పూలుజల్లి ఘనంగా నివాళుల ర్పించారు. సుప్రసిద్ధ హాస్య నటుడు దివంగత అల్లు రామ లింగయ్య సతీ మణి, మెగాస్టార్ చిరంజీవి అత్త, ప్రముఖ నిర్మాత అరవింద్ మాతృమూర్తి కనకరత్నం ఆగస్ట్ 30వ తేదీన మృతి చెందగా, దశదిన కర్మ జూబ్లీహిల్స్ జెఆర్‌సి కన్వెన్షన్ హాలులో సోమవారం జరిగింది. ఈ కార్యానికి బిఆర్ఎస్ కార్యనిర్వహక అధ్యక్షుడు కెటిఆర్, ఎంపి రవి చంద్ర, మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు కమలాకర్, జగదీష్ రెడ్డిలు హాజరై ఆమె చిత్రపటానికి పూలుజల్లి శ్రద్ధాంజలి ఘటించారు. దివంగత కనకరత్నం కుమారుడు అరవింద్, మనవళ్లు అర్జున్, శిరీష్ తదితర కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు.

### కాంగ్రెస్‌తోనే పేదలకు

# సంక్షేమం



ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డా. జాటోతు రామచంద్రనాయక్

**ప్రజాపక్షం /మరిపెడ :** కాంగ్రెస్ ప్రభుత్వం తోనే పేద బడుగు బలహీన వర్గాలకు సకాలంలో సంక్షేమ అందుతుందని, నిరుపేదలకు ఆసరా అవుతున్న సీఎంఆర్ఎఫ్, కళ్యాణ లక్ష్మి చెక్కులను ప్రతి నెల అందజేస్తున్నట్లు ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోతు రామచంద్రనాయక్ అన్నారు. సోమవారం ఆయన మరిపెడ మున్సిపల్ కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం సమావేశం మందిరంలో చిన్న గూడూరు 7, మరిపెడ 18 చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నియోజక వర్గానికి రూ.400 కోట్ల అభివృద్ధి పనులు చేపడుతున్నామన్నారు. నిరు పేదలకు ఆసరా గా ఉన్న కళ్యాణ లక్ష్మీ, షాది ముబారక్ చెక్కులు ప్రతి నెల అందిస్తున్నామన్నారు. అత్యధికంగా డోర్నకల్

తరువాయి 2లో

**ప్రజాపక్షం/ ఖానాపూర్:** యూరియా కోసం రైతులు లైన్‌లో నిలబడలేక సొమ్మసిల్లాల్సిన దుస్థితి మండలంలో నెలకొంది. పంటకు సరైన సమయానికి వేయాల్సిన యూరియా వేయకపోతే దిగుబడులపై ప్రభావం చూపి రైతులు నష్టపోయే అవకాశం ఉంది. అసలే అప్పులు తెచ్చి పెట్టుబడి పెట్టి అరకొర దిగుబడులతో వ్యవసాయం చేయాలా? వద్దా? అన్న పరిస్థితుల్లో రైతులు పంటలు సాగు చేస్తున్న సందర్భంలో ఇప్పుడు యూరియా కొరత కారణంగా రైతులు ఇబ్బందులు పడుతున్న దుస్థితి నెలకొంది. గతంలో యూరియా కొరత లేకుండా ఉండేది. ప్రతి ప్రయివేట్, ప్రభుత్వ పిఏసిఎస్‌లలో యూరియా నిల్వలు ఉండడంతో ఎప్పుడు అవసరమొచ్చిన రైతులు ఇబ్బందులు లేకుండా యూరియాను తీసుకునేవారు. కానీ ఇప్పుడు మాత్రం దానికి భిన్నంగా ప్రభుత్వం పిఏసిఎస్‌ల ద్వారా యూరియాను సరఫరా చేస్తుంది. దీనికోసం రైతులు లైన్‌లో రోజంతా నిలబడి ఉండాల్సి వస్తుంది. అంతంత మాత్రంగానే వచ్చిన యూరియా బస్తాలతో రైతులు ఇబ్బందులు పడుతున్న దుస్థితి నెలకొంది. మండలంలో అరకొరగా వచ్చిన యూరియా బస్తాలతో రైతులు రోజంతా లైన్‌లో నిలబడి అలసిపోయిన సొమ్మసిల్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. సోమవారం లైన్‌లో నిలుచున్న ఒక రైతు సొమ్మసిల్లి కింద పడిపోయాడు.

**కాంప్లెక్స్ ఎరువులపై ఆధారపడుతున్న రైతులు :** యూరియా కోసం పిఏసిఎస్‌ల వద్ద నిలబడి యూరియా దొరకని రైతులు అధిక ధరలు వెచ్చించి పంటలను కాపాడుకోవడానికి యూరియాకు ప్రత్యామ్నాయంగా అప్పులు తెచ్చి కాంప్లెక్స్ ఎరువులను కొనుగోలు చేస్తున్నామని వాపోతున్నారు. అధికారులు మాత్రం యూరియా వస్తుందని ఊకదంపుడు మాటలతో కాలం వెల్లదీస్తున్నారని రైతులు అంటున్నారు.

**పోలీస్ బందోబస్తు నడుమ పంపిణీ:** మండలంలో గోదాములకు వచ్చిన యూరియా బస్తాలకు రైతులు వందలాది మంది రాగా పోలీస్ బందోబస్తు మధ్య యూరియాను పంపిణీ చేశారు. యూరియా కొరతతో పంట దిగుబడులపై ప్రభావం చూపే అవకాశం ఉందని తక్షణమే తమకు యూరియా పంపిణీ చేసి ఇబ్బందులు తొలగించాలని రైతులు కోరుతున్నారు.

యూరియా కష్టాలో తీరేదెన్నడో..?

కాంప్లెక్స్ ఎరువుల వాడకంతో కష్టాల్లోకి రైతులు

పోలీస్ బందోబస్తు నడుమ యూరియా పంపిణీ

## యూరియా కోసం సొమ్మ సిల్లుతున్న రైతులు



# ప్రజావాణి దరఖాస్తులు వెంటనే పరిష్కరించాలి



**ప్రజాపక్షం / జనగామ :**ప్రజావాణి ధరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన బాష షేక్ వివిధ శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం గ్రీవెన్స్ సందర్భంగా అదపపు కలెక్టర్ పింకేష్‌కుమార్, బెన్షాలోమ్‌తోకలిసి ప్రజల నుండి విజ్ఞప్తులు స్వీకరించారు. లింగాలఘనపురం మండలం నెల్లుట్ల గ్రామానికి చెందిన చర్లపెల్లి స్వప్న తనకు 7 సంవత్సరాల క్రితం వివాహం జరిగిందని, ఇద్దరు పిల్లలు ఉన్నారని, అదనపు కట్నం ఇబ్బంది పెడుతూ తీసుకుపోవడం లేదని తనకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. తరిగొప్పుల మండలం తరిగొప్పుల గ్రామానికి చెందిన ఎర్రవెల్లి తనకు పింఛన్ మంజూరు కాగా ఇటీవల నిలిపివేశారన్నారు. చిల్పూర్ మండలం పత్తేపూర్‌కు చెందిన జాటోతు వెంకట్ తన ధరఖాస్తు చేస్తూ తాను నిరుపేద అయినందున ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరారు. ప్రజల నుండి వచ్చిన ధరఖాస్తులను సమగ్రంగా పరిశీలించి ఆయా శాఖల అధికారులను అందజేశారు. ఈ గ్రీవెన్స్‌లో జనగామ, స్టేషన్‌ఘనపూర్ ఆర్‌డిఓలు గోపిరాం, వెంకన్న, డిప్యూట కలెక్టర్ సుహాసిని ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

**ఈ నెల 10న తుది ఓటర్ల జాబితా :**జెడ్‌పిటిసి, ఎంపిటిసి స్థానాల తుది ఓటర్ల జాబితా ఈ నెల 10న విడుదల చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాష షేక్ తెలిపారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్, జిల్లా పరిషత్ సీఈవో మాధురిషాతో కలిసి గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలెక్టర్ అధ్యక్షలన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ రిజ్వాన్ బాష షేక్ మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాలకు అనుగుణంగా ఇప్పటికే అన్ని మండలాల్లో గ్రామ పంచాయితీ వారిగా ముసాయిదా ఓటర్ల జాబితా, పోలింగ్ కేంద్రాల జాబితాను ప్రచురించడం జరిగిందన్నారు. ఓటర్ల జాబితా, పోలింగ్ కేంద్రాలకు సంబందించి ఎమైన అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలని, సూచించారు. వచ్చిన అభ్యంతరాలను పరిశీలించి అవసరమైన మార్పులు, చేర్పులు, జరిపి ఈ నెల 10న తుది ఓటర్ల జాబితా విడుదల చేయడం జరుగుతుందన్నారు. మండల స్థాయిలో నిర్వయించిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశంలో కూడా అభ్యంతరాలు, ఉంటే తెలియజేయాలని కోరడం జరిగిందనానరు. తుది ఓటర్ల జాబితా రూపకల్పనకు రాజకీయ పార్టీలు సహకరించాలన్నారు. ఈ సమావేశంలో డిప్యూటి సిఈఓ సరిత, రాజకీయ పార్టీల ప్రతినిధులు బృంగి భాస్కర్, ఏగుర్ల విజయ భాస్కర్, రావెల రవి, చంద్రశేఖర్, జేతావత్ అజయ్ కుమార్, సోమయ్య, జోగు ప్రకాష్ పాల్గొన్నారు.

**ఫిజియోథెరపీ సేవలు వినియోగించుకోవాలి:** రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదలకు కావలసిని వైద్య సౌకర్యాలను దరి చేర్చాలన్న గొప్ప ఉద్దేశంతో వైద్య సదుపాయాలు మెరుగు పరుస్తుందని, అందులో భాగంగా ప్రభుత్వ హాస్పటల్లో ఏర్పాటు చేసిన ఫిజియోతెరపి సేవల్ని ఉపయోగించుకోవాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాష షేక్ తెలిపారుఏ. సోమవారం ప్రపంచ ఫిజియోథెరపీ దినోత్సవం ఘనంగా నిర్వయించారు. డిఎంహెచ్ఓ డాక్టర్ కె మల్లికార్జున్‌రావుతోకలిసి రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మధుకర్‌యాదవ్, ఫిజియోథెరపి వైద్యులు పాల్గొన్నారు.

## జూనియర్ అసిస్టెంట్ ఆత్మహత్యా యత్నం

### అధికార పార్టీ నాయకుల ఒత్తిడితోనే పురుగుమందు తాగినట్లు ఆరోపణ



**ప్రజాపక్షం / నల్లబెల్లి :** తాహసిల్దార్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తూ జూనియర్ అసిస్టెంట్ పురుగుల మందు తాగిన సంఘటన వెలుగులోకి వచ్చింది . స్థానికులు చెప్పిన కథనం మేరకు సోమవారం వరంగల్ జిల్లా నల్లబెల్లి మండల తాహసిల్దార్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంటు గా వీదులు నిర్వహిస్తున్న వాంకుడోత్ కల్పన పురుగుల మందు తాగినట్లు స్థానిక చెబుతున్నారు . స్థానికులు చెప్పిన కథనం మేరకు ఆత్మహత్య కారణం పై ఇటీవల కలెక్టర్ కు ట్విట్టర్లులో రాజకీయ నాయకులు చేసిన ఫిర్యాదు పై మనస్థాపం చెంది ఆత్మహత్య ప్రయత్నంనకు పాల్పడినట్లు చెబుతున్నారు . ఆత్మహత్యయత్నానికి పాల్పడిన కల్పన రాసుకున్న వాంగ్మూల ప్రకారం మాజీ ఎంపీటీసీ భర్త మాలతి మోహన్ మేడేపల్లి గ్రామానికి చెందిన ఓరుగంటి కృష్ణ భూ విషయంలో నాపై అధికారైన గిర్ధవర్ మాకు అనుకూలంగా ఎందుకు రిపోర్టు రాయలేదని మిమ్ములను చంపేస్తామని బెదిరించినట్లు చెప్పింది. ఈ విషయాన్ని బిల్లానాయక్ తండకు చెందిన మాలోతూ చరణ్ సింగ్ కు మోహన్ మేము ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి వ్యక్తులం అన్న జూనియర్ అసిస్టెంట్ కల్పన పట్టించుకోవడంలేదని చెప్పడంతో మనసులో పెట్టుకున్న చరణ్ సింగ్ కలెక్టరుకు ఫిర్యాదు చేసినట్లు చెప్పారు. గతంలో మాలోతూ చరణ్ సింగ్ నన్ను లైంగికంగా వేధించినట్లు తన ఉత్తరంలో పేర్కొన్నది . నా చావుకు కారణం మాలోతూ చరణ్ సింగ్, మేడ పెల్లి మాజీ ఎంపీటీసీ భర్త మోహన్ కారణమంటూ నా పిల్లలను నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి కాపాడాలని పై అధికారులు విన్నవించుకున్నట్లు పేర్కొన్నది .

## ఎరువుల విక్రయ అదనపు కేంద్రాలు ఏర్పాటు

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

**ప్రజాపక్షం/భూపాలపల్లి :**రైతులకు ఎరువుల విక్రయాల్లో రద్దీ తగ్గించి సౌకర్యవంతమైన విధంగా పంపిణీ చేయడానికి అదనంగా 16 ఎరువుల విక్రయ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో వ్యవసాయ శాఖ, సహకార శాఖల సంయుక్త ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనంగా ఏర్పాటు చేయనున్న 16 ఎరువుల విక్రయ కేంద్రాలకు ఈపాస్ యంత్రాలను పంపిణీ చేశారు.రైతులు సమయానికి ఎరువులు పొందేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామ పేర్కొన్నారు. రైతులు రద్దీ తగ్గించేందుకు అదనపు ఎరువుల విక్రయ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ అదనపు ఎరువుల విక్రయ కేంద్రాలు సహకార సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించబడ తాయని ఆయన తెలిపారు. రైతు అవసరాలు తీర్చడం మన అందరి బాధ్యతని, ఎరువుల సరఫరా సమయానికి జరిగేలా వ్యవసాయ, సహకార శాఖలు సమన్వయంతో పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహకార అధికారి వాల్యా నాయక్, జిల్లా వ్యవసాయ అధికారి బాబు రావు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌తోనే పేదలకు సంక్షేమం

**(మొదటి పేజీ తరువాయి)**

నియోజకవర్గంలో సీఎంఆర్ఎఫ్ ఎఫ్ చెక్కులు అందించడం జరిగిందన్నారు. గత పాలనలో కాంట్రాక్టర్లు మాత్రమే బాగుపడ్డారని, కాంగ్రెస్ పాలనలో పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తోందన్నారు. గ్రామాల్లో సమస్యల పరిష్కారానికి పార్టీ నాయకులు, అధికారులు కలసి సమన్వయంతో ముందుకు సాగాలన్నారు. అన్ని శాఖల అధికారులు గ్రామాలవారిగా అభివృద్ధి కార్యక్రమాలు లిస్ట్ చేసి ప్రజలకు వివరించాలి అన్నారు. దీపావళి సంక్రాంతి మధ్యలో రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల జాబితాలు ఎంపిక అవుతాయన్నారు. పెన్షన్ల పెంపు నూతన పెన్షన్లు ఉగాది తరవాత ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు నూకల అభినవరెడ్డి, మండల అధ్యక్షుడు పెండ్లి రఘువీరారెడ్డి, పట్టణ అధ్యక్షుడు షేక్ తాజుద్దీన్, మార్కెట్ వైస్ చైర్మన్ అయిలమల్లు, జిల్లా ప్రధాన కార్యదర్శి గుగులోతు రవి నాయక్, మాజీ సర్పంచ్ పానుగోతి రాంలాల్, సీనియర్ నాయకులు కాలం రవీందర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ గంధసిరి అంబరీష, నాయకులు భూక్య కృష్ణ, షేక్ అబ్జల్, సూరబోయిన ఉప్పలయ్య, నల్లు శ్రీకాంత్ రెడ్డి, బొద్దు వెంకన్న, రవికాంత్, జాటోత్ సురేష్, విజయ్, వాంకుడోత్ రవి, తాసిల్దార్ కృష్ణవేణి, ఎంపీడీవో వేణుగోపాల్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ విజయానంద్, సిడిపిఓ ఎల్లమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ఓబిపై వటావృక్షాలు

### పొంచి ఉన్న ప్రమాదం



**ప్రజాపక్షం /నెక్కొండ:**వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రం లోని రైల్వే ఓవర్ బ్రిడ్జి ఇరుపక్కల వటా వృక్షాలు (రావి మర్రి) వృక్షాలు విపరీతం గా పెరిగాయి. వాటి వేర్లతో బ్రిడ్జికి ప్రమాదం పొం చి ఉంది. బ్రిడ్జిని మెయింటెనెన్స్ చేయాల్సిన సం బంధిత అధికారుల నిర్లక్ష్యంతో వృక్షాలు విపరీతం గా పెరిగి అవి బ్రిడ్జి ఎత్తును దాటి పోతున్నాయి. ఎప్పుడు ఏ క్షణాన ఏమవుతుందోనని ప్రయాణికులు తీవ్రమైన భయాందోళనకు గురవుతున్నారు.

## శిక్షణ పూర్తి చేసుకున్న సర్వేయర్లకు మరో అవకాశం

**ప్రజాపక్షం /జనగామ :**సర్వేయర్‌గా శిక్షణ పొంది అర్హత సాధించిన వారికి మరో సారి అవకాశం కల్పించినట్లు సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ సహాయ సంచాలకులు మన్యంకొండలు తెలిపారు. సోమవారం ఆయనొక ప్రకటన చేస్తూ సర్వేయర్లుగా శిక్షణ పొందిన వారికి మరోసారి పరీక్ష నిర్వయిస్తామన్నారు. సర్వేయర్ పరీక్షలో పాల్గొనే అభ్యర్థులు సప్లమెంటరేఈ ఎగ్జామ్ కొరకు మీ సేవా కేంద్రాల్లో 500 రూపాయల చలానా కట్టాలని, దీనికి చివరి తేదీ ఈ నెల 10గా నిర్ణయించడం జరిగిందన్నారు. అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## రిజర్వేషన్లతో మాలలకు తీవ్ర అన్యాయం

**ప్రజాపక్షం/పాలకుర్తి:** కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకువచ్చిన రిజర్వేషన్లు మాలలకు తీవ్ర నష్టం కలిగించాయని, 5శాతం ఉన్న రిజర్వేష్లు 6శాతానికి పెంచాలని మాల మహానాడు నియోజకవర్గ ఇంచార్జి ఎనమాల రాకేష్ అన్నారు. సోమవారం న్యా యం చేయాలని ఆయన తహశిల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు ప్రభాకర్, సునీల్, నరసింహ, వెంకన్న, శ్రీనివాస్, ప్రవీణ సునీల్, రవి, నాగేష్, దినేష్, దేవదానం, మల్లేష బన్నీ, పాల్గొన్నారు.

## యూరియా కోసం అన్నదాతల గోస.. పట్టించుకోని ప్రభుత్వం



**ప్రజాపక్షం/ కమలాపూర్:**ఆరుగాలం కష్టపడి దేశానికి అన్నం పెట్టే రైతన్న కష్టాలు అంతా... ఇంతా అని చెప్పాల్సిన అవసరం లేదు. రైతులు వేసిన పంటలకు ప్రభుత్వం అందించాల్సిన యూరియా కొరతతో రైతులు గంట తరబడి క్యూ లైన్ కట్టి యూరియా బస్తాలు కొనాల్సిన పరిస్థితి దాపురించింది. సోమవారం కమలాపూర్ మండలంలోని మర్రిపల్లి గూడెం, శనిగరం సొసైటిలలో యూరియా బస్తాలు కొనుగోలు చేసేందుకు తెల్లవారుజామునే క్యూ లైన్ కట్టి గంటల తరబడి వేచి చూడాల్సిన పరిస్థితి నెలకొంది. కొంత సమయం తర్వాత ఓపిక నశించి చెప్పులతో క్యూలైన్ ఏర్పాటు చేసి రైతులు గంటల తరబడి వేచి ఉన్నారు. అయినప్పటికి సరిపడా యూరియా బస్తాలు అందక రైతన్నలు అరిగోస పడుతున్నారు. రైతుల మధ్య వాగ్వాదం నెలకొనడంతో కమలాపూర్ పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ.... గత నెల రోజుల నుంచి యూరియా బస్తాల కోసం వ్యవసాయ పనులు సైతం వదిలిపెట్టి సొసైటిల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల పంట పొలాలకు సరిపడా యూరియాను ప్రభుత్వం అందించి ఆదుకోవడంలో పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి యూరియాను అందించి ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.

## మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులకు పురస్కారాలు

**ప్రజాపక్షం/కమలాపూర్:** కమలాపూర్ మండలంలోని పలు గ్రామాలకు చెందిన ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు ఉత్తమ సేవలు అందించినందుకు గాను మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయుల పురస్కారాన్ని మండల విద్యాధికారి శ్రీధర్ ఆధ్వర్యంలో మండల అభివృద్ధి అధికారి గుండె బాబు, కమలాపూర్ మార్కెట్ కమిటి చైర్మన్ తవుటం ఝాన్సీ రాణి రవీందర్ అందజేశారు. ఈ సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయులను శాలువాలతో సన్మానించి, పురస్కారాన్ని అందజేసి అభినందనలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ.... ఉపాధ్యాయులు అంకిత భావంతో పనిచేస్తూ విద్యార్థులను ఉన్నతులుగా తీర్చిదిద్దాలని కోరారు. అన్ని వృత్తులలో కెల్లా ఉపాధ్యాయ వృత్తి గొప్పదని తెలిపారు. ఉపాధ్యాయులు చెప్పే సన్మార్గంలో విద్యార్థులు నడుచుకునేలా విద్యా బోధనలు అందించినప్పుడే వారి భవిష్యత్తుతో పాటు ఉపాధ్యాయులకు ప్రత్యేక గుర్తింపు వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉత్తమ ఉపాధ్యాయులతో పాటు వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## యోగాలో గోల్డ్ మెడల్ సాధించిన సమన్విత్



**ప్రజాపక్షం/ కమలాపూర్:** సెప్టెంబర్ 5 నుంచి 7 వరకు నిర్మల్ పట్టణంలో జరిగిన రాష్ట్రస్థాయి యోగాసన ఛాంపియన్ షిప్ లో ఫార్వర్డ్ బెండ్ విభాగంలో పిఎం శ్రీ తెలంగాణ మోడల్ స్కూల్ కమలాపూర్ కు చెందిన పదవ తరగతి విద్యార్థి నక్క సమన్విత్ అత్యుత్తమ ప్రతిభను ప్రదర్శించి గోల్డ్ మెడల్ సాధించారు. దీంతో విజయవాడలో జరిగే జాతీయస్థాయి యోగాసన పోటీలకు ఎంపిక కావడం పట్ల పాఠశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి. అనిత, ఉపాధ్యాయ బృందం అభినందించా రు. పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు రాజు పర్యవేక్షణలో మరింత శ్రమించి జాతీయ స్థాయిలో కూడా మెరుగైన ప్రదర్శన ఇవ్వాలని ఆకాంక్షించారు.

## ఫర్టిలైజర్ షాపును రద్దు చేయాలి

**ప్రజాపక్షం/ తొర్రూరు :** పట్టణ కేంద్రంలోని లక్ష్మి సాయి ఫర్టిలైజర్ షాపును రద్దు చేయాలని సీపీఐ మండల కార్యదర్శి బందు మహేందర్ అన్నారు. ఈ సందర్భంగా మహేందర్ మాట్లాడుతూ పట్టణ కేంద్రంలోని లక్ష్మి సాయి ఫర్టిలైజర్ షాపును జిల్లా వ్యవసాయ శాఖ అధికారిని విజయ నిర్మల, ఆర్డీఓ గణేశ్, ఏఓ రాంనర్సయ్యలు ఆదివారం తనిఖీ చేయగా షాపు నిర్వాహకుడు 54 బస్తాలు దుర్వినియోగానికి పాల్పడినారని అన్నారు.

ఈ నెల 5న 222బస్తాలు రాగా అందులో 54 బస్తాలు అధికారులకు తెలియకుండా అధిక ధరలకు అమ్ముకోవడం జరిగిందని జిల్లా, మండల అధికారులకు తెలిపారు. షాపు యజమానిపై చట్టపరమైన చర్యలు తీసుకొని షాపు లైసెన్సును రద్దు చేయాలని కోరారు.

# 17 నుంచి స్వాస్థ్ నారీ, సశక్త్ పరివార్ అభియాన్

### హనుమకొండ కలెక్టర్ స్నేహ శబరీష్




ప్రజాపక్షం/ హనుమకొండ: మహిళల ఆరోగ్యమే లక్ష్యంగా ఈనెల 17 నుండి అక్టోబర్ 2వ తేదీ వరకూ స్వాస్థ్ నారీ, సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో స్వాస్థ్ నారీ, సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం విజయవంతంగా అమలు చేయడంపై వివిధ శాఖల అధికారులతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ ఆదేశాలతో మహిళలకు అన్ని రకాల వైద్య పరీక్షలు చేసేందుకు ఈ నెల 17 నుంచి అక్టోబర్ 2 వరకు శిబిరాలు నిర్వహించేందుకు 'స్వాస్థ్ నారీ', సశక్త్ పరివార్ అభియాన్' కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. వైద్య ఆరోగ్యశాఖ రాష్ట్రం లోని మహిళలకు పక్షం రోజుల పాటు నిర్దేశించిన ఆసుపత్రులలో స్పెషలిస్ట్ వైద్యులచే అన్ని రకాల వైద్య పరీక్షలు చేసేందుకు ఏర్పాటు చేయించడం జరుగుతుందన్నారు. అధిక రక్తపోటు, మధుమేహం, ఓరల్ క్యాన్సర్, బ్రెస్ట్ క్యాన్సర్, సర్వైకల్ క్యాన్సర్ పరీక్షలు, బ్లడ్ డొనేషన్ క్యాంపులు నిర్వహించడం జరుగుతుందన్నారు. రక్తహీనతకు గురి కాకుండా ఉండేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై యుక్త వయస్సు అమ్మాయిలకు, మహిళలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. అన్ని పాఠశాలలు, గురుకులాలు, కళాశాలలో విద్యార్థినులకు అనీమియా స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించాలని సూచించారు. 15 రోజులపాటు నిర్వహించే కార్యక్రమాలపై మహిళలకు తెలియజేయాలని, ఇందుకు విస్తృత ప్రచారం నిర్వహించాలన్నారు. జిల్లాలో షెడ్యూల్ ప్రకారం వైద్య శిబిరాలు నిర్వహించాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా, స్పెషలిస్ట్ వైద్యులను సమీకరించుకొని ప్రైవేటు డాక్టర్ల అసోసియేషన్ ల సహకారంతో ఈ వైద్య శిబిరాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. మహిళల ఆరోగ్యమే లక్ష్యంగా నిర్వహించే ఈ కార్యక్రమాలకు వివిధ ప్రభుత్వ విభాగాలు తమ సహకారం అందించాలని కోరారు. జిల్లా పరిషత్ ఇన్చార్జి సీఈవో రవి, జిల్లా పంచాయతీ అధికారి లక్ష్మీ రమాకాంత్, జిల్లా విద్యాశాఖ అధికారి వాసంతి, జిల్లా సంక్షేమ అధికారి జయంతి, సోషల్ వెల్ఫేర్ జిల్లా అధికారి నిర్మల, గిరిజన, బీసీ సంక్షేమ శాఖ అధికారులు ప్రేమకళ, లక్ష్మణ్, ఆసుపత్రుల సమన్వయ అధికారి డాక్టర్ గౌతమ్ చౌహాన్, జీఎంహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ విజయలక్ష్మి, గైనక్లాజిస్టుల సంఘం అధ్యక్షులు డాక్టర్ శ్రీ లక్ష్మి, అడిషనల్ డీఎంహెచ్వో డాక్టర్ మదన్ మోహన్ రావు, డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ విజయకుమార్, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ మహేందర్, టీబీ నియంత్రణ అధికారి డాక్టర్ హిమబిందు, తదితరులు పాల్గొన్నారు.

## మందులు, శస్త్ర చికిత్స లేని వైద్యం ఫిజియోథెరపీ: కలెక్టర్



ప్రజాపక్షం/జనగామ టౌన్: ఫిజియోథెరపీ అంటే మందులు లేకుండా, శస్త్రచికిత్స లేకుండా, కేవలం శరీర వ్యాయామాలు, కదలికలు, ప్రత్యేక పరికరాల సహాయంతో చేసే చికిత్స అని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. ప్రపంచ ఫిజియోథెరపీ దినోత్సవ సందర్భంగా సోమవారం సాయంత్రం ప్రభుత్వ ఆసుపత్రిలో జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు.ఈ కార్యక్రమంలో డీఎంహెచ్వో మల్లికార్జున్, డాక్టర్లు దేవేందర్, శివశంకర్‌రావు, ప్రసాద్, మొగిలి, అశోక్, రాజశేఖర్, వసుమతి, అనిత, అఖిల్, కృష్ణ, భార్గవి, సుమక్ష, జైషిలా, తదితరులు పాల్గొన్నారు.

## విద్యతోనే ఉన్నతంగా రాణింపు




ప్రజాపక్షం/జనగామ :విద్యతోనే ఉన్నతులుగా రాణించవచ్చునని పలువురు విద్యాశాఖ అధికారులు అన్నారు. సోమవారం అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవం సందర్భంగా ఇజల్లా విద్యాశ్యాఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో పలు కార్యక్రమాలు నిర్వయించారు. అందులో భాగంగా జిల్లా కేంద్రంలో ర్యాలీ నిర్వయించారు. పలువురు వక్తలు మాట్లాడుతూ చదువు రాని వారందరికి చదువువచ్చేలా చేయాలన్నారు. చదువు మధ్యలో మానేసిన వారు ఓపెన్‌స్కూల్ ద్వారా పదవి తరగతిలో చేరాలని, ఆ తరువాత ఇంటర్మీడియట్ పూర్తి చేసే అవకాశం లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జనగామ మండల విద్యాశాఖ అధికారి శంకర్‌రెడ్డి, ధర్మకంచె ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కనకయ్య, వయోజన విద్య లైజర్ అధికారి విజయ్‌కుమార్, శంకర్‌రావు, వేముల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న జిల్లా స్థాయి టిఎల్ఎం మేళా



ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ : ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థుల అభ్యాస అనుభవాలను మెరుగుపరచడానికి జిల్లా విద్యాశాఖ మౌలిక భాషా గణిత సామర్థ్యాల సాధన పేరుతో జిల్లా స్థాయి టీఎల్ఎం మేళాను నిర్వహించింది. ప్రభుత్వ బాలికల పాఠశాల, లష్కర్ బజార్ లో ఏర్పాటుచేసిన ఈ మేళాను హనుమకొండ జిల్లా విద్యాశాఖ అధికారి డి. వాసంతి ప్రారంభించారు. ఈ మేళాలో 14 మండలాల నుండి వచ్చిన140 మంది ఉపాధ్యాయులు విద్యార్థులకు బోధించే సమయంలో ఉపయోగించే బోధనోపకరణములు సులభతరమైనటువంటి, ఆకర్షణీయమైన, సృజనాత్మకమైన వి తయారుచేసి విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో ఏ విధంగా విద్యను బోధించాలో ప్రదర్శించారు. అందుబాటులో ఉన్న అట్ట ముక్కలు, చార్టులు, దినపత్రికలు, వేస్ట్ మెటీరియల్, థర్మోకోల్ షీట్లతో లో కాస్ట్ తో ఈ టిఎల్ఎం సాధనాలను తయారు చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో డిఈవో డి. వాసంతి మాట్లాడుతూ తరగతి గదిలో విద్యాబోధన చేస్తున్నప్పుడు టీఎల్ఎం సామాగ్రి అత్యంత అవసరమన్నారు. రెడీమేడ్ గా తయారు చేసిన టిఎల్ఎం కాకుండా ఉపాధ్యాయులు సొంతగా తయారుచేసిన టి.ఎల్.ఎం లను తరగతి గదిలో ఉపయోగిస్తే ఫలితాలు అద్భుతంగా ఉంటాయన్నారు. మండల స్థాయి నుంచి జిల్లా స్థాయి మేళాకు వచ్చిన టి.ఎల్.ఎంలు చాలా నాణ్యతతో ఉన్నాయన్నారు. రాష్ట్రస్థాయికి ఎంపికైన టి.ఎల్.ఎం లను ఉపాధ్యాయులు మరింత సృజనాత్మకత జోడించి తయారుచేసి తీసుకెళ్లాల్సిందిగా సూచించారు.మౌలిక భాషా గణిత సామర్థ్యాల సాధన హనుమకొండ జిల్లా స్థాయి టిఎల్ఎంల మేళా నుండి తెలుగు, ఇంగ్లీష్, ఉర్దూ భాషలలో మూడు, గణితంలో రెండు, ఈవీఎస్ లో ఒకటి రాష్ట్రస్థాయికి ఎంపికయ్యాయి. ఈ కార్యక్రమంలో గుణాత్మక విద్య కోఆర్డినేటర్ డాక్టర్ బండారు మన్మోహన్, ప్రభుత్వ బాలికల పాఠశాల,లష్కర్ బజార్ ప్రధానోపాధ్యాయురాలు ఉమాదేవి, సిపిఓ బద్దం సుదర్శన్ రెడ్డి, హనుమకొండ ఎంఈఓ జి .నెహ్రూ నాయక్, జిల్లా సైన్స్ అధికారి శ్రీనివాస స్వామి, న్యాయ నిర్ణేతల కమిటీ సభ్యులు వేణు ఆనంద్, మధుసూదన్ రెడ్డి, డైట్ రిటైర్డ్ లెక్చరర్లు ఎం. సోమయ్య, సి.హెచ్. కేశవరావు, రిటైర్డ్ గెజిటెడ్ హెడ్మాస్టర్లు జి. అశోక్ కుమార్, డాక్టర్ ఎల్. వెంకటరామిరెడ్డి ఉన్నారు.

## బాధిత కుటుంబానికి అండగా ఉంటాం

### బిఆర్ఎస్ ములుగు జిల్లా ఇన్‌చార్జి బడే నాగజ్యోతి



ప్రజాపక్షం/ములుగు: సఫాయి కార్మికులకు జీతాలు ఇవ్వలేని పరిస్థితి కాంగ్రెస్ ప్రభుత్వ పాలన ఉందని, పారిశుధ్య కార్మికుడు మహేష్ హత్య ముమ్మాటికి రాజకీయ హత్యేనని బిఆర్ఎస్ ములుగు జిల్లా ఇన్‌చార్జి బడే నాగజ్యోతి అన్నారు. సోమవారం ములుగు జిల్లా కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బడే నాగజ్యోతి కార్యకర్తలతో కలిసి ఏరియా హాస్పటల్ నుండి బస్టాండ్ వరకు భిక్షాటన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బడే నాగజ్యోతి మాట్లాడుతూ ఐదు నెలల నుండి మున్సిపాలిటీలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికుడు మైదం మహేష్ అధికారులను కోరిన కూడా జీతం ఇవ్వలేదని మనస్థాపానికి గురై పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. మైదం మహేష్ ఆత్మహత్యకు కారణం కాంగ్రెస్ సర్కారే అని విమర్శించారు. ఇందుకు సిఎం రేవంత్ రెడ్డి, మంత్రి సీతక్క బాధ్యత వహించి వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. బాధిత కుటుంబాన్ని ఆదుకోవాల్సిన సర్కార్ మహేష్ మరణంపై దుష్ప్రచారం చేయడం దుర్మార్గమన్నారు. బిఆర్ఎస్ పార్టీ మహేష్ కుటుంబానికి అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో ములుగు మండలాధ్యక్షుడు సానికొమ్ము రమేష్ రెడ్డి, టౌన్ ప్రెసిడెంట్ చెన్న విజయ్, వేములపల్లి భిక్షపతి, పోరిక విజయ్ రామ్‌నాయక్, గొర్రె సమ్మయ్య, కోగిల మహేష్, వేల్పుల సత్యం, ఆకుతోట చంద్రమౌళి, గరిగే రఘు, బైకాని సాగర్, గండి కుమార్, కవ్వంపల్లి బాబు, గడ్డమీది భాస్కర్, యూనిస్, ఆమదం సాగర్, వాంకుడోత్ రాందాస్, దూడబోయిన శ్రీనివాస్, గజ్జి నగేష్, సోహెల్, కోడపాక మహేందర్, జట్టి పున్నం, దేవర రాజు, ఐరప విజయ్, ముర్రి అంకుష్, ఎండి ఖాసీం, ఆరెపల్లి కిషన్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు చదువుతో పాటు క్రీడలలో రాణించాలి




ప్రజాపక్షం/దేవరుప్పుల: విద్యార్థులు చదువుతోపాటు క్రీడలలో కూడా రాణించాలని ఎంఈవో కళావతి అన్నారు. జాతీయ అక్షరాస్యత దినోత్సవాన్ని పురస్కరించుకుని మండల విద్యావనరుల కేంద్రంలో విద్యార్థులకు మండలస్థాయి పలు విభాగాలలో పోటీలు నిర్వహించడం జరిగింది. విజేతలకు అనంతరం బహుమతులను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంఆర్పీ సిబ్బంది, ఎంఐఎస్ కో ఆర్డినేటర్ రవీందర్‌రెడ్డి, సీఆర్పీలు యాకస్వామి, రాంచంద్, పలు పాఠశాలల ఉపాధ్యాయులు నరేష్, సరిత, శ్రీనివాస్, శ్రీనివాసచారి, తదితరులు పాల్గొన్నారు.

## పందులు పంపకందారులకు మున్సిపాలిటీ అధికారుల నోటీసులు



ప్రజాపక్షం/ హసన్‌పర్తి : జి వివిన్‌ఆర్ కాలనీలో గత కొన్ని రోజులుగా పందులు విపరీతంగా తిరగడం జరుగుతున్నాయి. తక్షణమే స్పందించిన మున్సిపల్ సిబ్బంది పందులు పెంపకం చేపడుతున్న వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని మున్సిపల్ అధికారులు చెప్పడం జరిగింది. వర్షాకాలం వచ్చే సీజనల్ వ్యాధులు, విషజ్వరాలు, మలేరియా, డెంగ్యూ వ్యాధులు వ్యాప్తి చెందడం జరుగుతున్నాయని, తక్షణమే మున్సిపల్ సంబంధించిన అధికారులు పలు కాలనీలో పందులు పెంచుతున్న వారిపై పలు నోటీసులు ఇవ్వడం జరిగింది. కాలనీలో కుక్కల బెడద తీవ్ర స్థాయిలో కనబడుతున్నదని, కుక్కలు కరవడం వల్ల రాబిస్ వ్యాధిన పడడం జరుగుతుంద ని, తక్షణమే వైద్య అధికారులు సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన క ల్పిస్తూ నిరంతరం తగు సూచనలు ఇస్తూ ఇల్లు పరిసరాలు శు భ్రం చేసుకోవడం,మున్సిపాలిటీ సిబ్బంది బ్లీచింగ్ పౌడర్ చల్లించడం, అధికారులు ప్రజలకు అప్రమత్తతో ఉండలుకోవాలని జాగ్రత్తలు సూచించారు.

## వరంగల్ రైల్వే గేట్ ప్రాంతంలో ఓ పరపతి సంఘం ఎదుట సభ్యుల ఆందోళన

ప్రజాపక్షం/ఖిలా వరంగల్ :వరంగల్ రైల్వే గేట్ ప్రాంతంలో ఉన్న ఓ పరపతి సంఘం మహాత్మా గాంధీ పరపతి సంఘం మరియు దాంట్లోనే ఇంకొక సంఘం నడిపించుకుంటున్నారు. లెక్కలు, ఇతర మెయింటెనెన్స్ అడిగినందుకు వాళ్ళ పరపతి సంఘం సభ్యుల మీద ఇష్ట రాజ్యం గా ప్రవర్తిస్తున్నారు. అడిగిన సంఘ సభ్యుల మీద దౌర్జన్యంగా ఏం చేసుకుంటారో చేసుకో పో అని అదుగుతున్నారు అడిగిన వాళ్ళ మీదికి వెళ్లి దౌర్జన్యం చేస్తున్నారు. కావున వాళ్ళ మొత్తం బ్యాలెన్స్ షీట మరియు వాళ్ల సంఘం నడిపే విధానం ప్రతి ఒక్కరికి తెలియాలని వాళ్ళ కే నడిపించుకుంటున్నారని తెలిసింది. కావున ప్రతి ఒక్క సభ్యునికి సమాధానం చెప్పాలని కోరుకుంటున్నాను సంఘ సభ్యులకు తెలియాలని కోరుకుంటున్నారు. కావున దీని మీద కెళ్ళి వాళ్ళు ప్రతి ఒక్కటే సంఘ సభ్యులకు వాళ్లు చేసిన ప్రతి ఒక్కటి సంఘం సభ్యులు కోరుకుంటున్నారు. లేని పక్షంలో సంగం సభ్యులు ఆందోళనకు దిగుతారు. సంఘంలో ఉన్న కమిటీ వారు సభ్యుల డబ్బులు వాడుకున్నారని, పలుమార్లు కమిటీని సభ్యులు అడిగినా కూడా డబ్బులు ఇవ్వకుండా తిప్పించుకుంటున్నారని ఆవేదన చెందుతున్నారు. కమిటీ డబ్బులు ఇవ్వని ఎడల వారి ఇంటికి వెళ్లి ధర్నా చేయడానికి సిద్ధం అని అంటున్నారు.

## శిక్షణ పూర్తి చేసుకున్న సర్వేయర్లకు మరోకసారి పరీక్షకు అవకాశం

ప్రజాపక్షం/జనగామ టౌన్: సర్వేయర్‌గా శిక్షణ పొంది అర్హత సాధించని వారికి మరొకసారి అవకాశం కల్పించినట్లు సర్వే అండ్ ల్యాండ్స్ సహాయ సంచాలకులు మన్యంకొండ తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ సర్వేయర్ పరీక్షలో పాల్గొనే అభ్యర్థులు సప్లమెంటరీ ఎగ్జామ్ కొరకు మీ సేవలో రూ.500 చెల్లించి చలానా కట్టాలని చివరి తేదీ ఈనెల 10వ తేదీ అని తెలిపారు. అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# గుడిసె వాసులకు మౌలిక సదుపాయాలు కల్పించాలి



**ప్రజాపక్షం/ఖిలా వరంగల్ :** వరంగల్ జిల్లా ఖిలా వరంగల్ మండల్ 43వ డివిజన్ పరిధిలోని రామ సురేందర్ నగర్ జక్కులొద్దీ గుడిసె వాసులందరికీ వెంటనే ఇంటి నెంబర్ కోసం హోల్డర్ నంబర్ ని, ఇచ్చి కరెంటు, మరియు మౌలిక సదుపాయాలు కల్పించాలని రామ సురేందర్ నగర్ ప్రజలు మున్సిపల్ ఆఫీస్ ముందు ఆందోళన చేశారు. ఈ దర్న లో రామ సందీప్,గజ్జ చందు గార్లు పాల్గొని మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాల నుండి నిరుపేద ప్రజలైన ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ కులాల ప్రజలు వేలమంది జక్కులొదిలో ప్రభుత్వ భూమి లో గుడిసెలు వేసుకొని నివాసం ఉంటున్నారు. ఐదు సంవత్సరాల నుండి కనీసం మౌలిక సదుపాయాలు కూడా మాకు కల్పించడం లేదని పెద్ద ఎత్తున ప్రజలను తీసుకొని మున్సిపల్ ఆఫీస్ ముందు ఆందోళన చేయడం జరిగింది. ఇప్పటికైనా ప్రభుత్వ యంత్రాంగం ప్రజాప్రతినిధులు వెంటనే చొరవ తీసుకొని జక్కులొద్ది నివాసం ఉంటున్న గుడిసె వాసులందరికీ హోల్డర్ నంబర్ ఇచ్చి కరెంటు సౌకర్యం కల్పించగలరని కోరారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జక్కులది గుడిసె వాసుల నాయకులు రామ సందీప్, గజ్జ చందు, మైదం పెద్ద వినోద, దుప్పటి రమ్య, తూర్పాటి కవిత, ఇమ్మడి శ్రీనివాస్, చేగొండ రాజు, పూల రాకేష్, ఎండి యాకుబ్ పాషా తదితరులు ప్రజలు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి (తాంగ్ - తా మార్షల్ ఆర్ట్స్) పోటీలలో కివి పబ్లిక్ హైస్కూల్, కరిమాబాద్



**ప్రజాపక్షం/ఖిలా వరంగల్ :**ఈ నెల గంగా గార్డెన్స్ ఫంక్షన్ హాల్, హన్మకొండ జిల్లా లో, హన్మకొండ తాంగ్ తా మార్షల్ ఆర్ట్స్ వారు రాష్ట్ర స్థాయి తాంగ్ తా మార్షల్ ఆర్ట్స్ (కాడెట్స్ , జూనియర్స్) చాంపియన్ షిప్ 2025 పోటీలను నిర్వహించడం జరుగుతుంది. ఈ పోటిలకుగాను 15 జిల్లాల నుండి 300 హాజరు అయినారు. ఇందులో వరంగల్ జిల్లా కివి పబ్లిక్ హైస్కూల్, కరిమాబాద్ విద్యార్థిని విద్యార్థులకు పునంపా అమా ఫైట్ పు నంబా అంశోబా కటాస్ విభాగంలో బంగారు వెండి పథకాలు సాదించడం జరిగినది. విరిలో జే. లలిత్, ఎస్.సాత్విక్, ఎం.డి.సోనమ్, ఎండి. సనమ్ బంగారు పథకాలు యస్.వరుణ్, ఏ.ఇసాకు, టి.భవ్య, టి.మాలవిక వెండి పథకాలు సాధించినారు. విరిని కివి పబ్లిక్ హైస్కూల్, కరిమాబాద్ ప్రిన్సిపల్ దాసి సతిష్ మూర్తి, వైస్ ప్రిన్సిపల్ అన్నదేవర ప్రవీణ్ కుమార్, లు కోచ్ లు బండారి సంతోష్, ఏ.గణేష్, యూ. రణదీప్, జి. వైష్ణవి లు అబినందిచారు అని కివి పబ్లిక్ హైస్కూల్, ప్రిన్సిపల్ దాసి సతిష్ మూర్తి, తెలియజేశారు.

## సూచిక బోర్డుపై పిచ్చి మొక్కలు




**ప్రజాపక్షం/నెక్కొండ:**వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలో ఫ్లై ఓవర్ పక్కన నుండి నర్సంపేట వెళ్లే సూచిక బోర్డు పై పిచ్చి మొక్కలు పెరిగి కనిపించకుండా పోయింది. దీంతో కొత్త వ్యక్తులు వస్తే వారి వాహనాలు ఆపి నర్సంపేట ఎటు వైపు, నెక్కొండ ఎటు వైపు, వరంగల్ ఏటు వైపు వెళ్లాలి అంటూ వారి వాహనాలు ఆపి పాదాచారులను అడగ వలసిన పరిస్థితి ఏర్పడుతున్నది. రోడ్ల భవనాల అధికారులు సూచికల బోర్డు, కిలోమీటర్ల రాయి చుట్టూ ఎప్పటికప్పుడు మొక్కలను తొలగించి బోర్డులు కనిపించేలా గతంలో ఒక పద్ధతి ప్రకారం చేసేవారు. కానీ ప్రస్తుతం సిబ్బంది కొరత లేక నిర్లక్ష్యమా తెలియడం లేదు. బాధ్యత గల అధికారులే ఇలా నిర్లక్ష్యంగా ఉంటే ఎలా అయితే ఎలా..? అంటున్న వాహనచోదకులు.

## పద్మశాలీల అభివృద్ధికి బాటలు వేద్దాం

పద్మశాలి పరపతి సంఘ సమావేశంలో
ప్రొఫెసర్ గడ్డం భాస్కర్



**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** పద్మశాలీలు అంతా ఐక్యంగా ఉంటే ఏదైనా సాధించవచ్చని, ఐక్యతతోనే కుల అభివృద్ధి జరుగుతుందని, శక్తివంతమైన పద్మశాలి సమాజ నిర్మాణమే లక్ష్యంగా పనిచేద్దామని కేయూ ప్రొఫెసర్ గడ్డం భాస్కర్ వ్యాఖ్యానించారు.హనుమకొండ కెఎల్ఎన్ రెడ్డి కాలనీలో శ్రీ భక్త మార్కండేయ సేవా సంఘం అధ్యక్షులు వైద్యం రాజగోపాల్ అధ్యక్షతన హనుమకొండ జిల్లా, పట్టణ పద్మశాలీల పరపతి సంఘాల ప్రత్యేక సమావేశం నిర్వహించగా 30 సంఘాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.ఈ సమావేశంలో జై మార్కండేయ..జై పద్మశాలి నినాదాలతో హోరెత్తించిన పద్మశాలీలు భవిష్యత్ కార్యాచరణ, అంశాలపై తీర్మానం ఆమోదించారు. సెప్టెంబర్ 27 తేదీన దివంగత కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి 500 మందితో ఘనంగా నిర్వహించాలని నిర్ణయించారు. కార్తీకమాస వన భోజన కార్యక్రమం నిర్వహణ చేయాలని, మార్కండేయ జయంతి, జంజనపూర్ణిమ, ఇతర పండుగలు అందరూ కలసి విస్తృత స్థాయిలో చేయడానికి నిర్ణయించారు.ఏదేని ప్రముఖ కూడలిలో కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహము స్థలము కేటాయించుకొని విగ్రహం స్థాపించాలని, ప్రతినెల సమావేశం 15వ తేదీన సమావేశం ఏర్పాటు చేసుకొని అన్ని కార్యక్రమాలను ముందుండి సమన్వయం చేసుకొని పోవాలని శ్రీ వైద్యం రాజగోపాల్ కు బాధ్యత అప్పగించారు. అలాగే కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహం తయారు చేపించి ఇచ్చేందుకు తౌటం విజేందర్ కొత్తూరు పరపతి సంఘం అధ్యక్షులు ప్రకటించారు. కార్తీక మాస వన భోజనము ,ఫామ్ హౌస్ ఏర్పాటు చేయుటకు బత్తుల రమేష్ బాబు, అధ్యక్షులు రెడ్డి కాలనీ పరపతి సంఘం ప్రకటించారు. అలాగే కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతి ఏర్పాటుకు ప్రొఫెసర్ రాజేశం అధ్యక్షులు రెవెన్యూ కాలనీ వారు ముందుకు వచ్చారు. విగ్రహ దాత దొరికి నందున విగ్రహ ఏర్పాటు చేయుటకు స్థలము, ప్రభుత్వము నుండి కేటాయింపు చేయించ వలసిందిగా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వేముల నాగరాజ్ నవ కోరుతూ తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఈగ వెంకటేశ్వర్లు, అఖిలభారత గ్రామీణ తపాల ఉద్యోగుల సంఘం జాతీయ అధ్యక్షులు బొద్దుల వెంకటేశ్వర్లు, జిల్లాలోని పరపతి సంఘాల అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు.

## బకాయిలు చెల్లించాలని భిక్షాటన




**ప్రజాపక్షం/ నర్సంపేట:** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ వరంగల్ జిల్లా నర్సంపేట శాఖ ఆధ్వర్యంలో పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ విడుదల చేయాలని భిక్షాటన కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వరంగల్ జిల్లా కన్వీనర్ బానోత్ శ్రవణ్ కుమార్ పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థులకు రావలసినటువంటి స్కాలర్షిప్ విడుదల చేయకపోవడంతో విద్యార్థులు ఎంతో నష్టపోతున్నారని, పేద, మధ్యతరగతి విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉండే ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్ షిప్స్ బకాయిలు విడుదల చేయకపోవడంతో వారు చదువులకు దూరమవుతున్నారని అన్నారు. పైతరగతులకు వెళ్లాలంటే వారికి సర్టిఫికేట్ కళాశాల యజమాన్యాలు ఇవ్వకపోవడంతో ఆందోళనకు గురవుతున్నారన్నారు. విద్యార్థులు ఇబ్బందులు పడుతుంటే రాష్ట్ర ప్రభుత్వం మాత్రం విద్యార్థులను పట్టించుకోకుండా విద్యార్థి వ్యతిరేక విధానాలతో ముందుకు పోతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విద్య రంగ సమస్యలను పరిష్కరించకపోతే రానున్న రోజుల్లో ఏబీవీపీ పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సంతోష్, సిద్ధు, గణేష్, అఖిలాష్, ప్రవీణ్, నాగరాజు, విద్యార్థులు తదితరులుపాల్గొన్నారు.

## బిఎస్పి జిల్లా అధ్యక్షురాలిగా కాకి సంధ్య



**ప్రజాపక్షం/ములుగు:** బహుజన్ సమాజ్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షురాలిగా కాకి సంధ్యను నియమిస్తూ జిల్లా అధ్యక్షులు కాడపాక రాజశేఖర్ వర్మ సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మహిళలను రాజకీయంగా ఆర్థికంగా రిజర్వేషన్లలో పురుషులతో సమానంగా వారికి బహుజన్ సమాజ్ పార్టీ అవకాశాలు కల్పిస్తుందని అన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో అన్ని అగ్రకుల పార్టీలకు అతీతంగా మహిళలకు ఎక్కువ అవకాశాలు కల్పించి వారిని అన్ని రంగాలలో ముందుకు ఉంచుతామని అన్నారు. జిల్లా ఇన్చార్జి యాసం సిద్దార్థ పూలే, అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి కాకి వేణు, మహిళా నాయకురాళ్లు విజయ, లక్ష్మీ , సురేఖ, నర్సక్క, పార్వతి, గీతాంజలి, తదితరులు పాల్గొన్నారు.

## ఎంపిటిసి, జెడ్పిటిసి ఎన్నికలపై ఎంపిడిఓ కార్యాలయంలో సమావేశం



**ప్రజాపక్షం / వేలేరు :** 2025 ఎంపిటిసి / జడ్పిటిసి ఎన్నికల సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమీషన్ లేఖ నెంబరు.128 / టిఎస్ఇసి పిఆర్ /2025, తేది30,08,2025 ప్రకారం సోమవారం వేలేరుమండలకేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిడిఓ లక్ష్మీ ప్రసన్న ఆధ్వర్యంలో అఖిలపక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ త్వరలో జరుగబోయే ఎంపిటిసి, జడ్పిటిసి ఎన్నికల నేపథ్యంలో మండలంలోని 6 ఎంపిటిసిలకు సంబందించిన ఓటరు లిస్టులు,పోలింగ్ స్టేషన్ల జాబితా తెలుపుతూ 06,09,2025న గ్రామపంచాయితీలలో సిద్ధంగా ఉంచడం జరిగింది మండలంలోని వివిధగ్రామాలకు సంబందించిన వారిపేరు ఓటరు లిస్టులో పేరు నమోదుకానియెడల ఈనెల 10,09,2025 వరకు ఎంపిడిఓ కార్యాలయంలో తెలియజేయాలని అఖిల పక్షసమావేశాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ మండలకార్యదర్శి గడ్డమీది శంకరయ్య, సిపిఐఎం కార్యదర్శి వేల్పుల రవి, బిజెపి మండలఅధ్యక్షుడు కాట్రేవుల రాజుయాదవ్,బిఆర్ఎస్ పార్టీ మండల ఇంచార్జ్ ఇట్టబోయిన భూపతిరాజు పాల్గొన్నారు.

## హర్ష కుటుంబానికి పరామర్శ

**ప్రజాపక్షం / వేలేరు** : వేలేరు మండలకేంద్రానికి చెందిన మోతె హర్ష( లక్కి )19సంవత్సరాలు గుజరాత్ రాష్ట్రంలో 06,09,2025 రోజున కారు ప్రమాదానికి గురైమరణించిన విషయం గ్రామంలో విశాదాన్ని నింపాయి ఈ విషయం తెలిసిన తోటి మిత్రులు, గ్రామస్తులు, తల్లిదండ్రులు హర్షా పార్థీవ దేహం కోసం మూడురోజుల ఎదురుచూపుల అనంతరం సోమవారం వేలేరులోని స్వగృహానికి చేర్చిన అనంతరం హర్షా(లక్కీ) నీవెక్కడంటు డిజె సౌండ్స్తో ఏర్పాటు చేసిన ఓదార్పు గానం అంతిమయాత్రలో అరుపులు(ఏడుపులు) ప్రతిఒక్కరి కంటి నుండి కన్నీరు తెప్పించాయి. హర్ష మృతదేహానికి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కత్తి సంపత్, మాజీసర్పంచ్ విజయపురి మల్లికార్జున్, మాజీ ఎంపిటీసిల ఫోరం రాష్ట్రకార్యదర్శి, మాజీకుడా డైరెక్టర్ బిల్ల యాదగిరి,మాజీఉపసర్పంచ్ ఎండి సద్దాం హుస్సేన్,బిఆర్ఎస్ పార్టీ వేలేరు మండల ఇంచార్జ్ ఇట్టబోయిన భూపతిరాజు, కాంగ్రేస్ పార్టీ మండలనాయకుడు లక్ష్మణ్నాయక్, హర్ష( లక్కి ) మిత్రులు గ్రామస్తులు తదితరులు పూలమాలలువేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు.అంతిమ సంస్కారాల అనంతరం మాజీకుడా డైరెక్టర్,మాజీ ఎంపిటీసిల రాష్ట్ర కార్యదర్శి బిల్ల యాదగిరి భోజనవసతులు ఏర్పాటు చేయడం పులుపురు హర్షించడం జరిగింది.

## ఏకరూప దుస్తుల పంపిణీ



**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) హనుమకొండ ప్రభుత్వ వృత్తివిద్య జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో ఇన్చార్జి ప్రిన్సిపల్ డాక్టర్ సవ్వాసి శ్రీనివాస్ అధ్యక్షతన దివంగత రిటైర్డ్ ఒకేషనల్ జూనియర్ లెక్చరర్ మేకల పరుషరాములు జ్ఞాపకార్థం ఆయన కుమార్తె చింతనిప్పుల శశికాంత వృత్తి విద్యా కళాశాలలో విద్యను అభ్యసించే తల్లిదండ్రులు లేని, దివ్యాంగ విద్యార్థిని, విద్యార్థులకు ఉచితంగా ఏకరూప దుస్తులు (యూనిఫామ్స్) ను అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన ఏకరూప దుస్తుల పంపిణీ కార్యక్రమానికి హనుమకొండ జిల్లా ఇంటర్ విద్యాధికారి ఏ. గోపాల్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ కనీస అవసరాలు తీర్చుకోలేని విద్యార్థిని విద్యార్థులను గుర్తించి వారికి సహాయం చేయడానికి ముందుకు వచ్చిన దాతలను అభినందిస్తూ పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులు విద్యనభ్యసించే ప్రభుత్వ కళాశాలను బలోపేతం చేయడానికి దాతలు ముందుకువచ్చి సహాయం అందించడం అభినందనీయం ఈ కార్యక్రమంలో కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ సవ్వాసి శ్రీనివాస్, రిటైర్డ్ లెక్చరర్స్ మేకల కృష్ణ, మేకల విష్ణుకాంత్, కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ ఆర్.ప్రవీణ్ కుమార్, అధ్యాపక, అధ్యాపకేతర బృందం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ ద్వంద్వ వైఖరి

## మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్



**ప్రజాపక్షం/గజ్వేల్ :** తెలంగాణ ప్రజలకు జీవనాధార మైన కాళేశ్వరం ప్రాజెక్టు ఒకవైపు కూలిపోయిందని ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం నేడు అదే ప్రాజెక్టు నుండి హైదరాబాద్ కు తాగునీటిని తరలిం చేందుకు తీసుకుంటున్న చర్యలు వారి ద్వంద వైఖరికి నిదర్శనమని మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ విమర్శించారు. సోమవారం గజ్వేల్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కాళేశ్వరం ప్రాజెక్టును దూరదృష్టితో ఈ ప్రాంత రైతుల వరప్రదాయినిగా కెసిఆర్ ప్రపంచం లోనే అతిపెద్ద ఎత్తిపోతల కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మిం చారని అన్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా ఉమ్మడి కరీంన గర్, మెదక్ జిల్లాతో పాటు, నల్గొండ జిల్లాలోని తుంగ తుర్తి, సూర్యాపేట వరకు లక్షలాది ఎకరాల్లో సాగవు తున్నట్లు తెలిపారు. అయితే అంచనాకు మించి ధాన్యం పండుతున్నట్లు స్పష్టం చేశారు. ఈ ప్రాజెక్టులో 3 బ్యారేజిలు, 15 రిజర్వయర్లు, వందలాది కిలోమీ టర్ల టన్నెల్, వేలాది కిలోమీటర్ల కాలువలు, సబ్ స్టేషన్, పంప్ హౌజ్ లు, బాహుబలి మోటార్ల సమాహా రంతో రూ.94వేల కోట్ల ఖర్చుతో పూర్తిచేసి బీడు భూములకు గోదావరి జలాలను తెచ్చిన ఘనత కెసిఆర్ కు దక్కిందని అన్నారు. కేవలం మెడిగడ్డ వద్ద 84 పిల్లర్లతో ఉన్న బ్యారే జిలో 2, 3 పిల్లర్లు కుంగితే దాన్ని భూత ద్దంలో చూపి విష ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ అదే ప్రాజెక్టులో అంతర్భాగమైన మల్లన్నసా గర్ రిజర్వాయర్ తీసుకెళ్లేందుకు శంకస్థా పన చేయడం సిగ్గుచేటని నిలదీశారు. రూ.లక్ష కోట్లు వృధా అయినట్లు సీబీఐ దర్యాప్తు కోరిన సీఎం రేవంత్ రెడ్డి ఏ ముఖం పెట్టుకొని బస్వాపూర్ రిజర్వాయర్ కు, ఇవ్వాళ హైదరాబాద్ తాగునీటి పథకాలకు శంకుస్థా పన చేస్తున్నారని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి రమేష్ గౌడ్, నేతలు కొమురయ్య, మధుసూదన్ రెడ్డి, రామస్వామి, శివకు మార్, బాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



## ఉత్తమ సేవలు కనబరుస్తున్న ఉపాధ్యాయులకు సన్మానం

**ప్రజాపక్షం/నిజాంపేట్ :** నిజాంపేట మండల కేంద్రంలో సోమవారం రోజున గురుపుజో త్సవం సందర్బంగా రవీంద్రబారతి లో లయన్స్ క్లబ్ డిస్టిక్ట్ 320 ఆధ్వర్యంలో జరిగింది. ఇట్టి కార్యక్రమం నకు వివిధ ప్రాంతాల నుండి 128 మంది ఉపాధ్యాయులను ఎంపిక చేయడం జరి గింది. లయన్స్ క్లబ్ రామాయంపేట వారు నందగోకుల్ గ్రామం లో ఎస్‌జిటి గా పని చేస్తున్న శ్రీ గుడ్ల శ్రీకాంత్, విద్యార్థులకు స్వంత తడబ్బులతో టై బెల్ట్, విద్యార్థుల అభివృద్ధి కి నిరంతరం శ్రమించడం తో వారి సేవను గుర్తించి ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎంపిక చేసి పంపించగా 7ఆగస్టు రోజున రవీంద్ర భారతి సన్మానించారు. ఈ సందర్బంగా నిజాంపేట్ ఆరోగ్యమే మహాభాగ్యం ఓపెన్ జిమ్ నిర్వాహ కుల ఆధ్వర్యంలో శ్రీకాంత్ ఆదర్శంగా తీసు కొని ఇతర ఉపాధ్యాయులు వారి పాఠశాల లో ఈ విదంగా సేవలు అందిస్తే ప్రభుత్వ పాఠశా లలో చదివే విద్యార్థులకు మేలు జరుగుతుంది, ఓపెన్ జిమ్ లోని సభ్యులు శ్రీకాంత్ అభినందిం చడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఆరోగ్యమే మహా భాగ్యం సభ్యులు పాల్గొన్నారు.



## సిమెంట్ డీలర్స్–రీటైలర్ నూతన కార్యవర్గం ఎన్నిక

### అధ్యక్షులుగా కమ్మరి సుగుణాకర్

**ప్రజాపక్షం/పాపన్నపేట :** సిమెంట్ డీలర్స్‌రీటే లర్స్ పాపన్నపేటటేక్మాల్ మండలాల నూతన కార్య వర్గంను పాపన్న పేట మంజీర గార్డెన్ లో సమావే శమై కార్యవర్గంను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా కమ్మరి సుగుణాకర్ (నార్సింగి) ప్రధాన కార్యదర్శిగా బాబా (పాపన్నపేట) ఉపా ధ్యక్షులుగా మున్నూరి సంతోష్ కుమార్ (పాపన్న పేట) రవి సంయుక్త కార్యదర్శిగా కృష్ణ ,సలహా దారునిగా యాదగిరి కోశాధికారిగా ఉపేందర్, కార్యవర్గ సభ్యులుగా బట్టు విక్రమ్ రాజు,సురేష్, శ్రవణ్, శేఖర్, ప్రవీణ్, సుబ్బారావు,బాజా శ్రీకాంత్ (టేక్మాల్) డాక్కప్ప గారి సురేష్ గుప్తా (టేక్మాల్), ప్రవీణ్, అజీజ్ లు ఏకగ్రీవంగా ఎన్నిక య్యారు.

## జాతీయ రహదారికి మరమ్మతులు చేపట్టాలి



**ప్రజాపక్షం/మంగపేట :** మండలం లోని ఏటూరు నాగారం నుండి రాజుపేట బ్రాహ్మణపెల్లి చెక్ పోస్ట్ జిల్లా సరిహద్దు వరకు రోడ్డు గుంతలు పడి వాహనాలకు ఇబ్బందిగా ఉందని త్వరితగతిన రోడ్డు మరమ్మత్తులు చేయాలని కోమటిపల్లి క్రాస్ వద్ద ఏటూర్ నాగారం బూర్గంపాడు రహదా రిపై సోమవారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ధర్నా దాదాపు రెండు గంటల పాటు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ ములుగు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి దావూద్, ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ, ఏటూరు నాగారం నుండి రాజుపేట వరకు జాతీయ రహదారికి గుంతలు పడి ప్రయాణికు లకు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారని విచ్చలవి డిగా ఇసుక లారీలకు అనుమతి ఇచ్చి రహదారులు పాడ వడానికి ప్రధాన కారణమయ్యారని అన్నారు. ఇసుక దోపిడీ ద్వారా ప్రభుత్వానికి కోట్ల కొద్ది ఆదాయం వస్తుం దని, దీనిపై ఉన్న చిత్తశుద్ధి రోడ్లు బాగు చేసే దానిపై లేదని అన్నారు. రోడ్లు గుంతలు పడి ద్విచక్ర వాహనదా రులు ఆటోవాలాలు ఎన్నో ప్రమాదాలకు గురవుతున్నా రని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే ప్రభుత్వం స్పందించి ఇసుక లారీలను అదుపు చేసి రోడ్డుని పునర్ నిర్మించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల సీనియర్ నాయకులు ఎన్ఎస్ ప్రసాద్ ఎల్ పి ముత్యాలు సిఐటియు మండల నాయకులు మడే రవి, ఆదివాసి గిరిజన సంఘం జిల్లా నాయకులు పూనెం నాగేష్, కుర్సం చిరంజీవి, తోలేం కృష్ణ, మంగయ్య, ఉప్పలపాటి రామారావు, దేవయ్య, జన శేఖర్ తదితర 30 మంది నాయకుల పాల్గొన్నారు.

## సిలిండర్ పేలి ఇల్లు ధ్వంసం



**ప్రజాపక్షం/కౌడిపల్లి :** ప్రమాదవశాత్తు సిలిండర్ పేలి ఇల్లు పూర్తిగా ధ్వంసమై 60 లక్షల వరకు ఆస్తి నష్టం జరిగినా సంఘటన మెదక్ జిల్లా కౌడిపల్లి మండలం ముట్రాజ్ పల్లి గ్రామంలో సోమవారం మధ్యాహ్నం జరిగింది. బాధితుడు ఆకుల శ్రీనివాస్ తెలిపిన వివరాలు ప్రకారం తన తల్లి కొన్ని నెలల కింద మృతి చెందింది. ప్రతి నెల చేసే కార్యంలో భాగంగా ఈనెల చేస్తున్న తల్లికి నెల మాసికం సందర్భంగా బంధువుల వచ్చారు వంటలు చేశారు. ఇంట్లో ఉన్న సిలిండర్ ఒక్కసారిగా గ్యాస్ లీక్ అయిన విషయాన్ని పసిగట్టిన శ్రీనివాస్ ముందస్తుగా ఇంట్లో వారందరినీ ఇంటి బయటకు పంపించాడు క్షణాల వ్యవధిలో ఒక్కసారిగా సిలిండర్ భారీ శబ్దంతో పేలి ఇల్లు పూర్తిగా దంసమైంది ఇంట్లో ఉన్న వస్తువులన్నీ పనికిరాకుండా పోయాయి. నిమిషాల వ్యవధిలో సిలిండర్ పేలి శ్రీనివాస్ కుటుంబం రోడ్డున పడ్డారు. దీంతో బాధిత కుటుంబం లబోది బోమన్నారు. మంటలు చెలరేగడంతో ఇల్లు పూర్తిగా ధ్వంసం అవడంతో పాటు ఇంట్లో బట్టలు కనీస నిత్య అవసర వస్తువులు పూర్తిగా ఖాళీ పోయాయని అవేదన వ్యక్తం చేశారు. అలాగే గోడలు కూలిపోయి. స్లాపు బీటలు వారి సీలింగ్ కూలిపోయి పెద్ద నష్టం వాటి ల్లిందనీ అవేదన వ్యక్తం చేశారు. అకస్మాత్తుగా సిలిండర్ పేలడంతో ఇంట్లో ఉన్న అందరు పరుగులు తీయడంతో ఎవరికి ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు. అస్తి నష్టం మాత్రం జరిగింది. సంఘటన స్థలానికి నర్సాపూర్ అగ్నిమాపక సిబ్బంది, కౌడిపల్లి తాసిల్దార్ కృష్ణ, ఆర్ఐ శ్రీహరి చేరుకొని పంచనామ నిర్వహిస్తున్నారు.

## మాజీ మంత్రి హరీష్ రావును కలిసిన టిఆర్ఎస్ నాయకులు

**ప్రజాపక్షం/రేగోడ్ :** మాజీ మంత్రి హరీష్ రావును సోమ వారం హైదరాబాద్‌లో అతని నివాసంలో టిఆర్ఎస్ నాయకులు కలిశారు ఈ సందర్బగా ఆయన మాట్లా డుతూ వచ్చే స్థానిక ఎన్నికలకు సిద్దంగా ఉండాలని కార్య కర్తలకు సూచించారు త్వరలో నే మనూర్ మండల బోంరిచ నల్ల పోచమ్మ దేవి ఆలయాన్ని దర్శించుకుని కార్యకర్తలతోని సమావేశం నిర్వహిస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బిక్షపతి రాయచోటి సుభాష్ మాజీ ఎంపిటిసి నర్సింలు పి ఎస్ ఎస్ చైర్మన్ రాజు యాదవ్ అల్తాఫ్, నాయకులు పాల్గొన్నారు



## పెట్టుబడిదారీ సమాజానికి ప్రత్యామ్నాయం సోషలిజమే – సిపిఎం

**ప్రజాపక్షం/జఫర్‌గడ్ :** పెట్టుబడి దారి సమాజానికి ప్రత్యా మ్నాయం సోషలిజమేనని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు రాపర్తి రాజు అన్నారు. సోమవారం మండలంలోని తమ్మడపల్లి జి గ్రామంలో సీపీఎం పార్టీ మండల రాజకీయ శిక్షణ తరగతులు ప్రారంభమయ్యాయి. ప్రారంభ సూచికగా సీపీఎం పార్టీ జెండాను పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సోమయ్య ఆవిష్కరించారు.ఈ క్లాసులకు పార్టీ మండల కార్యదర్శి గుండెబోయిన రాజు ప్రిన్సిప ల్‌గా వ్యవహరించగా రాపర్తి రాజు హాజరై మాట్లాడుతూ పెట్టుబడి దారీ సమాజానికి కాలం చెల్లిందన్నారు. భవిష్యత్ సోషలిజం, ఎర్ర జెండాదేనని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణలో సకాలంలో రైతు లకు యూరియా అందించడంలో బీజేపి ప్రభుత్వం విఫలమైంద న్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిం చాలని, ఎన్నికల ముందు ఇచ్చిన ప్రజా వాగ్దానాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటి సభ్యులు చందు నాయక్, షబానా, మండల నాయకులు సుధాకర్, వల్లకొండ సుధాకర్, గంగరాజు, యాకయ్య, రజిత, రాజు, యాద గిరి, కొమురయ్య, సకినాల కొమురయ్య, రవి, రాములు, వి రాజు, తదితరులు పాల్గొన్నారు.



## యాదగిరి మృతి పంజాల కుటుంబానికి తీరనిలోటు

**ప్రజాపక్షం/జఫర్‌గడ్ :** 33/11 కేవీ కూనూరు విద్యుత్ ఉపకేం ద్రంలో ఆర్టిజన్‌గా విధులు నిర్వహిస్తున్న పంజాల రాజు తండ్రి పంజాల యాదగిరి మృతి వారి కుటుంబానికి తీరనిలోటని ఐఎన్టీ యూసీ 327 యూనియన్ రాష్ట్ర సీనియర్ వర్కింగ్ ప్రెసిడెంట్ నీలం ఐలేష్ అన్నారు. సోమవారం యాదగిరి దశదిన కర్మ సందర్భంగా వారు యాదగిరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. పరామర్శించిన వారిలో 327 యూనియన్ ఘనపూర్ డివిజన్ అధ్యక్ష, కార్యద ర్శులు యాదిగిరి, రాజ్‌కుమార్, నాయకులు శ్రీధర్, ఆనంద్, రాము, చంద్రశేఖర్, రమేష్, వెంకన్న, శ్రీహరి, సురేష్, అశోక్, తది తరులు పాల్గొన్నారు.



## మృతుని కుటుంబానికి పరామర్శ

**ప్రజాపక్షం, తొర్రూరు :** మున్సిపాలిటీ పరిధిలోని 15వ వార్డుకు చెందిన శామంతుల వేణు మృతి చెందగా పార్థివదేహానికి పూల మాల వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పరామర్శించారు. పాలకుర్తి శాసనసభ్యు రాలు మామిడాల యశస్వినిరెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షురాలు హను మాండ్ల ఝాన్సీరాజేందర్‌రెడ్డి ఆదేశాల మేరకు మృతి చెందిన శామంతుల వేణు పార్థివదేహానికి కాంగ్రెస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు డాక్టర్ పొనుగోటి సోమేశ్వర్‌రావు, ఏఎంసీ డైరెక్టర్ కందాడి అచ్చిరెడ్డి, తొర్రూరు పట్టణ మాజీ వార్డు సభ్యులు జంజి రాల మనోహర్, కల్లూరి కుషాల్, తుమ్మ శేఖర్, గుగులోతు వీరన్న, సోమేశ్వరాచారి, పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సాను భూతిని వ్యక్తం చేశారు.

# ప్రతి తండాకు రోడ్డు కల్పన లక్ష్యం

-కలెక్టర్ పి.ప్రావీణ్య



ప్రజాపక్షం/ సంగారెడ్డి : జిల్లాలో రహదారులు సౌకర్యం లేని గిరిజన తండాలలో రహదారులకు ( కనెక్టీవిటీ) అనుసందానమైయేలా ఎస్టీ ఎస్ డిఎఫ్ నిధులతో చేపట్టబోయే రహదారి నిర్మాణాలపై సమగ్ర నివేదికను సిద్ధం చేయాలని ఇంజనీరింగ్ శాఖల అధికారులను జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య ఆదేశించారు. సోమవారం సమీకృత కలెక్టరేట్ కార్యాలయాల సముదాయంలోని మినీ సమావేశ మందిరంలో గిరిజన శాఖ పంచాయతీ రాజ్, ఆర్. అండ్ బి శాఖ ఇంజనీరింగ్ అధికారులతో జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు)చంద్రశేఖర్ ,నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ ఉమా హారతి లు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భముగా కలెక్టర్ మాట్లాడుతూ రోడ్డు కనెక్టవిటీ లేని గిరిజన తండాలను గుర్తించి వాహనాలు, కూడా నడవలేని రోడ్లకు ముఖ్యంగా పిడబ్ల్యుడి రోడ్ల నిర్మాణానికి ప్రాముఖ్యత ఇవ్వాలని సూచించారు. ఇందుకోసం ఎస్టీ ఎస్‌డిఎఫ్ నిధులను వినియోగించాలి సంబందిత గిరిజన శాఖ పంచాయతీ రాజ్ ఆర్ అండ్ బి శాఖ ఇంజనీరింగ్ అధికారులు తక్షణమే సమగ్ర నివేదికలు సిద్ధం చేసి సమర్పించారు. టెండర్ ప్రక్రియలను వేగంగా పూర్తి చేసి పనులు ప్రారంభించాలని ఆదేశించారు. ప్రతి తండాకు అవసరమైన రహదారి పొడవు అంచనా వ్యయం సాంకేతిక సమస్యలపై వివరమైన నివేధికలను రెండు వారాల్లోగా సమర్పించాలని ఆదేశించారు. తక్షణం అమలు చర్యలు ప్రారంబించాలని సూచించారు. వర్షాకాలంలో రహదారులు సరిగా లేకపోవడం వలన గిరిజన కుటుంబాలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వైద్య సేవలు విద్య అత్యవసర సేవలు సమయానికి అందకపోవడం వంటి సమస్యలు తలెత్తుతున్నాయి. సమస్యల పరిష్కారం కోసం ఎస్టీ ఎస్‌డిఎఫ్ నిధులు వినియోగించి తక్షణమే రహదారుల ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. ఈ సందర్బంగా కలెక్టర్ టీజీఈడబ్ల్యు ఐడిసి ఇంజనీరింగ్ శాఖ ఆద్వర్యంలో జరుగుతున్న పనులను కూడా సమీక్షించారు. అంగన్వాడి కేంద్రాలు గ్రామ పంచాయతీ భవనాలు, కళాశాలలు పాఠశాలల్లో టాయిలెట్స్ నిర్మాణం వంట పనులు వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ముఖ్యంగా పాఠశాలలో టాయిలెట్స్ నిర్మాణం మొదటి ప్రాదాన్యత ఇవ్వాలన్నారు. ఈ సమావేశంలో గిరిజన శాఖ ఇంజనీరింగ్ ఆర్ అండ్ బి. ఇంజనీరింగ్ అధికారులు పంచాయతీరాజ్ విద్యాశాఖ ఐసిడిఎస్. అదికారులు పాల్గొన్నారు.

## నేటి ప్రజావాణి కార్యక్రమానికి 61 ఫిర్యాదులు

సమస్యల పరిష్కారంపై కలెక్టర్ దృష్టి

ప్రజాపక్షం/సంగారెడ్డి : ప్రజావాణి కార్యక్రమానికి వచ్చిన పిర్యాదులు పెండింగ్‌లో పెట్టకుండా తక్షణమే పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని సంబందిత శాఖాధికారులకు జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య ఆదేశించారు. కలెక్టరేట సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 61 పిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన పిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్‌తో పాటు అదనపు కలక్టర్ చంద్రశేఖర్, నారాయణఖేడ్, సబ్ కలెక్టర్ ఉమా హారతిలకు నిన్న విస్తూ ఆర్టీలు సమర్పించారు. కాగా పిర్యాదులను పండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ప్రజావాణి కి పెంచన్లు సంక్షేమ పథకాలు భూ వివాదాలు ,ఆరోగ్యం , విద్య అంశాలకు సంబందించిన పిర్యాదులు వచ్చాయి. ప్రజలు తమ సమస్యలకు అధికారుల నుండి స్పందిన లభించడంతో సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



## బెండెడు ట్రాక్టర్ బోల్తా

ప్రజాపక్షం/శివ్వంపేట : బెండెడు లోడుతో వస్తున్న ట్రాక్టర్ ప్రమాదవశావత్తు బోల్తా పడిన సంఘటన మండల కేంద్రమైన శివ్వంపేట రాజన్నవాగు వద్ద సోమవారం చోటుచేసుకుంది. స్థానికులు, ప్రత్యక్ష సాక్షలు తెలిపిన వివరాల ప్రకారం దొంతి గ్రామానికి చెందిన వడ్డె నరేశ్ ట్రాక్టర్ డ్రైవర్‌గా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడు. రోజుమాదిరిగానే మండలంలోని పాంబండ గ్రామం నుంచి బెండెడును నింపుకొని శివ్వంపేటకు వస్తుండగా రాజన్నవాగు వద్దకు రాగానే ప్రమాదవశావత్తు ట్రాక్టర్ బోల్తా పడి ట్రాక్టర్ ఇంజన్ తలకిందులై రోడ్డుకు అడ్డంగా ఉండిపోయింది. ట్రాక్టర్ ప్రమాదం జరిగినప్పుడు వెనకాల నుంచి గానీ ముందు నుంచి గానీ వాహనాలు రాకపోవడంతో పెనుప్రమాదం తప్పింది. ట్రాక్టర్ డ్రైవర్‌కు తీవ్రంగా గాయాలయ్యాయి. డ్రైవర్‌ను వెంటనే ఆసుపత్రికి తీసుకెళ్లారు.

## మెదక్‌లో జిల్లా స్థాయి క్రికెట్ సెలక్షన్స్

ప్రతిభతో మెరిసిన యువ క్రీడాకారులు



ప్రజాపక్షం/మెదక్ : జిల్లా స్థాయి అండర్14, అండర్ 17 క్రికెట్ సెలక్షన్స్ మెదక్ పట్టణంలోని ఇందిరాగాంధీ స్టేడియంలో సోమవారం నిర్వహించారు. మెదక్ జిల్లా క్రికెట్ ఆర్గనైజింగ్ సెక్రెటరి మాదవరెడ్డి పర్యవేక్షణలో పిఈటిలు నరేష్, రాజేందర్, రూపేందర్‌ల అద్వర్యంలో క్రీడాకారుల ఎంపిక కొనసాగింది. జిల్లాలోని వివిద మండలాలకు చెందిన క్రీడాకారులు హాజరయ్యారు. ఆటగాళ్ల ప్రతిభను అంచనా వేయడానికి విభిన్న దశల్లో పరీక్షలు జరిగాయి. బ్యాటింగ్ నైపుణ్యాలను పరిశీలించగా కొంతమంది యువతీ, యువకులు ఆహ్లాదకరమైన షాట్లు ఆడి ఆకట్టుకున్నారు. బౌలింగ్ విభాగంలో వేగం, లైన్ అండ్ లెంగ్త్‌తో అద్భుతంగా రాణించిన ఆటగాళ్లు ఎంపికదారుల ప్రశంసలు అందుకున్నారు. ఫిట్‌నెస్ పరీక్షల్లో క్రమశిక్షణ, చైతన్యం చూపిన విద్యార్థులు ప్రత్యేక గుర్తింపు పొందారు. ఆటగాళ్ల ప్రదర్శనను సమగ్రంగా పరిశీలించిన అనంతరం ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఉమ్మడి జిల్లాకు ప్రాతినిథ్యం వహించేలా ఎంపిక చేశామని అధికారులు తెలిపారు. అండర్ 14 విభాగంలో 13 మంది బాలురు, ముగ్గురు బాలికలు, అండర్ 17 విభాగంలో 15 మంది బాలురు, 12 మంది బాలికలు ఉమ్మడి జిల్లాకి ఎంపికయ్యారు. కాగా అండర్ 17 బాలురు ఉమ్మడి జిల్లా క్రికెట్ సెలక్షన్స్ ఈనెల 17న మెదక్‌లో, అండర్ 14 సెలక్షన్స్ సంగారెడ్డిలో జరుగుతాయని మెదక్ జిల్లా క్రికెట్ ఆర్గనైజింగ్ సెక్రెటరి మాదవరెడ్డి తెలిపారు.



## సిసి కెమరాల ఏర్పాటుతో నేరాల కట్టడి

ఉప్రజాపక్షం/అక్కన్నపేట : నేరాల నియంత్రణ,శాంతి భద్రతల పరిరక్షణలో సీసీ కెమరాలు కీలక పాత్ర పోషిస్తాయని హుస్నాబాద్ ఏసీపీ సౌడారపు సదానందం అన్నారు.కమ్యునిటీ పోలీసింగ్‌లో భాగంగా సోమవారం అక్కన్నపేట పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన 10 సీసీ కెమరాలను ఏసీపీ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ వీధి,ముఖ్య కూడళ్లలో సీసీ కెమరాలు ఏర్పాటు చేస్తే నేరాలు జరిగే అవకాశం తక్కువగా ఉంటుందన్నారు.ఇప్పటికే సీసీ కెమరాలు ఏర్పాటుతో నేరాల గుర్తింపు,కేసుల ఛేదన,నిందితుల అరెస్టు,ట్రాఫిక్ నియంత్రణలో మంచి ఫలితాలు వస్తున్నాయన్నారు.శాంతి భద్రతలు ఎక్కడైతే పటిష్టంగా వుంటాయో అక్కడే అభివృద్ధి సాద్యమని,ప్రజల రక్షణ భద్రత గురించి పోలీసులు ఎల్లవేళలా పని చేస్తున్నారన్నారు.సీసీ కెమరాల ఏర్పాటులో పోలీస్ శాఖకు సహకరిస్తున్న అక్కన్నపేట వాసులను ఏసీపీ అభినందించారు.శాంతి భద్రతల పర్యవేక్షణకు,నేరాల అదుపు చేసేందుకు సీసీ కెమరాల ఏర్పాటుకు ప్రజలు.వ్యాపారస్తులు,ప్రజా ప్రతినిధులు స్వచ్ఛందంగా ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సీఐ కొండ్ర శ్రీనివాస్,ఎస్ఐ చాతరాజు ప్రశాంత్,పోలీసు సిబ్బంది ,గ్రామస్థులు పాల్గొన్నారు.

## ఓటర్ డ్రాఫ్ట్ సమావేశానికి అధికార,ప్రతిపక్ష పార్టీల డుమ్మా

* సమావేశానికి హాజరైన ఏకైక రాజకీయ పార్టీ సిపిఐ
* మిట్టపల్లిని రెండు ఎంపిటిసిలుగా మార్చాలన్న సిపిఐ నాయకుడు బన్సిలాల్

ప్రజాపక్షం/సిద్దిపేట అర్బన్ : రాష్ట్ర ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు ఓటర్ డ్రాఫ్ట్,పోలింగ్ బూత్‌ల ఏర్పాట్లపై అభ్యంతరాలను స్వీకరించుటకు సోమవారం సిద్దిపేట అర్బన్ మండల ఎంపిడిఓ కార్యాలయంలో గుర్తింపు పోందిన అన్ని రాజకీయ పార్టీలకు ఆహ్వానం అందించగా ఒక్క సిపిఐ పార్టీ మినహా,కేంద్ర,రాష్ట్రాలలో అధికారంలో ఉన్న బిజెపి,కాంగ్రెస్ పార్టీలు,రాష్ట్రంలో ప్రతిపక్షంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ కూడా హాజరుకాలేదు. ఈ సమావేశంలో ఎంపిడిఓ మార్టిన్‌లూథర్ మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల కమీషన్ ఆదేశాల ప్రకారం ఈ నెల 6న ఓటర్ జాబితా,పోలింగ్ స్టేషన్‌ల వారిగా జాబితాను గ్రామ పంచాయతీ నోటిస్ బోర్డులలో ఉంచామని,వాటిపై సలహాలను,సూచనలను స్వీకరించడానికి మండలంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల సమావేశంను ఏర్పాటు చేశామన్నారు. అభ్యంతరాలకు నేడు చివరి రోజని,గతంలో ఓటర్ జాబితాపై 106 అభ్యంతరాలు వచ్చాయని,వాటన్నింటిని పరిష్కరించామన్నారు. అర్బన్ మండల వ్యాప్తంగా 20,145 మంది ఓటర్లు ఉన్నారని,గతంలో 41పోలింగ్ భూత్‌లు ఉండగా ఎన్నికల కమీషన్ ప్రకారం ప్రస్తుతం 35 పోలింగ్ భూత్‌లకు తగ్గాయన్నారు. ఎంపిటిసి స్థానాల సంఖ్య 7,మిట్టపల్లి ఎంపిటిసి స్థానంలో 4229 మంది అత్యధికంగా ఓటర్లు ,వెల్కటూర్ ఎంపిటిసిలో 2298 అత్యల్పంగా ఉన్నారని తెలిపారు. ఈ సమావేశంలో ఎంపిఓ నాగేశ్వర్ రావు,అధికారులు రాజు,శ్రీరాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జెడ్పీటిసి, ఎంపిటిసి తుది ఓటరు జాబితా 10వ విడుదల

-జడ్పీ సిఈఓ జానకిరెడ్డి

ప్రజాపక్షం/ సంగారెడ్డి : జెడ్పిటీసీ ,ఎంపిటీసీ తుది ఓటరు జాబితా 10వ విడుదల చేయనున్నట్లు జడ్పీ సిఈఓ జానకిరెడ్డి తెలిపారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో సోమవారం గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం జరిగింది. ఈ సమావేశంలో జడ్పీసీఈఓ జానకి రెడ్డి ,డిఆర్ఓ పద్మజ రాణి పాల్గొన్నారు. సందర్భంగా మాట్లాడిన జడ్పీ సీఈఓ జానకి రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాలకు అనుగుణంగా ఇప్పటికి ముసాయిదా ఓటరు జాబితా విడుదల చేయడం జరిగిందన్నారు. ముసాయిదా జాబితా పోలింగ్ కేంద్రాలకు సంబందించి ఏమైన అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలని సూచించారు. వచ్చిన అభ్యంతరాలను పరిశీలించి అవసరమైన మార్పులు ,చేర్పులు జరిపిన మీదట సెప్టెంబర్ 10 వ తుది జాబితా వెలువరిస్తామని సూచించారు. మండల స్థాయిల నిర్వహించిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశంలో కూడా అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలని కోరడం జరిగిందన్నారు మండలల స్థాయిలో నిర్వహించిన సమావేశాల్లో కూడా పార్టీ ప్రతినిదులను సూచించినట్లు పేర్కొన్నారు. తుది ఓటరు జాబితా రూపకల్పనలో రాజీకీయ పార్టీలు పూర్తి అహకారం అందించాలని కోరారు. ఈ సమావేశంలో రాజకీయ పార్టీల ప్రతినిదులు కాంగ్రెస్ పార్టీ ఫాషా, బిఆర్ఎస్ తారా సింగ్, బిజెపి మాణిక్ రావు ,సిపిఎం అడివయ్య సిపిఐ కృష్ణ, ఎంఐఎం యాకూబ్,అలీ టిడిపి బదయ్య ,బిఎస్పీ, డేవిడ్, సంబందిత అధికారులు పాల్గొన్నారు.

## ప్రజల వద్దకు పథకాలు చేరవేర్చడంలో విఫలం

ప్రభుత్వ పథకాల గురించి అవగాహన

ప్రజాపక్షం/గుమ్మడిదల : కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల వరకు తీసుకువెళడంలో గుమ్మడిదల మండల కాంగ్రెస్ నాయకులు ,కార్యకర్తలు విఫలమవతున్నారని మండల ప్రజలు జోరుగా చర్చించకుంటున్నారు. ఈ విషయంపై వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ శ్రేయోభిలాషులు ,ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత ప్రభుత్వాలు చేయని పనులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హయాంలో ఎన్నో సంక్షేమ పథకాలు రేషన్ కార్డు ,ఉచితబస్సు ప్రయాణం పథకం వంటగ్యాస్ సిలిండర్ పథకలం ,200 యూనిట్ల విద్యుత్ ఉచిత పథకం రైతుబంధు అమలు చేస్తున్నారు. అలాగే ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఇందిరమ్మ ఇండ్లు బిసి గణన , సన్న బియ్యం, మరెన్నో సంక్షేమ పథకాఉ మండలంలోని కాంగ్రెస్ నాయకులు గ్రామాలలో ప్రజలకు అవగాహన కల్పించడంలో విఫలమయ్యారన్నారు. పథకాల గురించి ప్రజలకు ఏలాంటి అవగాహన కల్పించట్లేదని చిర్చంచుకుటున్నారు. అంతేకాకుండా వారి సొంత పనుల్లో నిమగ్నమైనట్లు తెలిపారు. ఇప్పటికైనా నేటి నుండి మండల కాంగ్రెస్ నాయకులు ప్రత్యేక కార్యచరణతో అన్ని గ్రామాలలో ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించే కార్యక్రమాలను చేపట్టాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## సమస్యల పరిష్కారానికి ప్రజావాణి పాధాన్యత ఇవ్వాలి

-కలెక్టర్ హైమావతి

ప్రజాపక్షం/ సిద్దిపేట : ప్రజావాణి దరఖాస్తులను పరిష్కరించేందుకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ హైమావతి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం ద్వారా జిల్లాలో నలుమూలలనుండి వచ్చిన ప్రజల నుండి వారి సమస్యలపై ఆర్జీలను స్వీకరించారు. సోమావారం ప్రజావాణి కార్యక్రమానికి వివిధ సమస్యల పరిష్కారానికి 168 ఆర్జీలు వచ్చాయి. ఈసందర్భంగా కలెక్టర్ హైమావతి మాట్లాడుతూ జిల్లా అధికార యంత్రాగంపై విశ్వాసంతో ప్రజావాణి కార్యక్రమం ద్వారా తమ సమస్యలు పరిష్కారమవుతాయని ప్రజలు ఏంతో నమ్మకంతో వారు దరఖాస్తులు అందచేస్తారన్నారు. వాటిని ప్రతి ఒక్క శాఖ అధికారి ప్రత్యేకంగా పరిశీలించి సమస్య పరిష్కారానికి తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈకార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్. అబ్దుల్ హమీద్. డిఆర్ఓ నాగరాజమ్మ, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## మాలలను అణిచివేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

**ప్రజాపక్షం/కౌడిపల్లి :** జాతీయ మాల మహానాడు ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయిలో ఈ రోజు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాల ముట్టడి ఉన్నందున ముందస్తుగా మాలలకు పోలీసులు అరెస్టు చేయడం అప్రజాస్వామిక చర్య అని జాతీయ మాల మహానాడు జిల్లా అధ్యక్ష కల్లూరు సంజీవ అన్నారు. వారు మాట్లాడుతూ, ఎస్సీ వర్గీకరణ భాగంగా ప్రభుత్వం ఖరారు చేసిన రోస్టర్ పాయింట్లలో మాలలాకు,వాటి అనుబంధ కులాలకు అన్యాయం జరుగుతుందని. జీవో 99ను సవరించి రోస్టర్ పాయింట్ 22 నుండి16 తగించాలని, కాంగ్రెస్ ప్రభుత్వం మాలలకు అన్యాయం చేసిందని, రోస్టర్ విధానాన్ని సవరించకుంటే రాబోయే కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి గుణపాఠం చెప్తామని, మాలలును అన్ని రకాలుగా అణచివేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంనికి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మాలలు పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. జీవో no 99 సవరించి మాలలకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నామని అన్నారు అరెస్ట్ అయిన వారిలో మాలల మండల శాఖ అధ్యక్షులు ఊరట్ల శివన్న, కౌడిపల్లి బిస భూషణం, దేవలపల్లి చందూరి ప్రకాశ్, కుకట్పల్లి మాల కుమార్ అరెస్ట్ అయినా వారిలో ఉన్నారు.

## ప్రతిభతో మెరిసిన యువ క్రీడాకారులు

**ప్రజాపక్షం/మెదక్ :** జిల్లా స్థాయి అండర్ 14, అండర్17 క్రికెట్ సెలక్షన్స్ మెదక్ పట్టణంలోని ఇందిరాగాంధీ స్టేడియంలో సోమవారం నిర్వహించారు. మెదక్ జిల్లా క్రికెట్ ఆర్గనైజింగ్ సెక్రెటరి మాదవరెడ్డి పర్యవేక్షణలో పిఈటిలు నరేష్, రాజేందర్, రూపేందర్‌ల అద్వర్యంలో క్రీడాకారుల ఎంపిక కొనసాగింది. జిల్లాలోని వివిద మండలాలకు చెందిన క్రీడాకారులు హాజరయ్యారు. ఆటగాళ్ల ప్రతిభను అంచనా వేయడానికి విభిన్న దశల్లో పరీక్షలు జరిగాయి. బ్యాటింగ్ నైపుణ్యాలను పరిశీలించగా కొంతమంది యువతీ, యువకులు ఆహ్లాదకరమైన షాట్లు ఆడి ఆకట్టుకున్నారు. బౌలింగ్ విభాగంలో వేగం, లైన్ అండ్ లెంగ్త్‌తో అద్భుతంగా రాణించిన ఆటగాళ్లు ఎంపికదారుల ప్రశంసలు అందుకున్నారు. ఫిట్‌నెస్ పరీక్షల్లో క్రమశిక్షణ, చైతన్యం చూపిన విద్యార్థులు ప్రత్యేక గుర్తింపు పొందారు. ఆటగాళ్ల ప్రదర్శనను సమగ్రంగా పరిశీలించిన అనంతరం ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఉమ్మడి జిల్లాకు ప్రాతినిథ్యం వహించేలా ఎంపిక చేశామని అధికారులు తెలిపారు. అండర్ 14 విభాగంలో 13 మంది బాలురు, ముగ్గురు బాలికలు, అండర్ 17విభాగంలో 15 మంది బాలురు, 12 మంది బాలికలు ఉమ్మడి జిల్లాకి ఎంపికయ్యారు. కాగా అండర్ 17 బాలురు ఉమ్మడి జిల్లా క్రికెట్ సెలక్షన్స్ ఈనెల 17న మెదక్‌లో, అండర్ 14 సెలక్షన్స్ సంగారెడ్డిలో జరుగుతాయని మెదక్ జిల్లా క్రికెట్ ఆర్గనైజింగ్ సెక్రెటరి మాదవరెడ్డి తెలిపారు. ఉమ్మడి జిల్లాకు ఎంపికైన క్రీడాకారులు రాష్ట్ర స్థాయిలో జరిగే ఎంపికలకు అర్హులవుతారని తెలిపారు.

# అందరికీ ఆమోదయోగ్యంగా స్థానిక సంస్థల ఎన్నికల ఏర్పాట్లు

* సిద్ధిపేట జిల్లాలో 6.55.958 ఓటర్లు-1168 పోలింగ్ కేంద్రాలు
* 10న తుది జాబితా వెల్లడిస్తాం

సిద్దిపేట జిల్లా కలెక్టర్ హైమావతి



**ప్రజాపక్షం/ సిద్దిపేట :** అందరి అమోదయోగ్యమైన విధంగా ఎన్నికల ఏర్పాట్లు చేయటం జరుగుతుందని జిల్లా కలెక్టర్ హైమావతి అన్నారు. సోమవారం జిల్లా పరిషత్ కార్యాలయం సమావేశమందిరంలో జడ్పిటిసి. ఎంపిటిసి సాధరణ ఎన్నికల 2025లను పురస్కరించుకొని ఆయా రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ హైమావతి సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా సిద్దిపేట జిల్లాలో నాలుగు రెవెన్యూ డివిజన్లు , ఆరు అసెంబ్లీ నియోజక వర్గాల్లోని 26 మండలాలకు 230 ఎంపిటిసి స్థానాల్లో 3.21.766 పురుషులు, 3.34.186 మంది మహిళ ఓటర్లు ,ఇతరులు 6 గురు కలసి మొత్తం 6.55.958 మంది ఓటర్లు ఉన్నారన్నారు. వీరికోసం 1168 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నియోజక వర్గాల వారిగా మండల, జిల్లా పరిషత్ ఎలక్ట్రోరల్ రోల్ ను సెప్టెంబర్ 6, 2025 వరకు సిద్ధం చేసి మండల, జిల్లా స్థాయిలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. సెప్టెంబర్ 8వరకు అభ్యంతరాలు స్వీకరించి 9న స్వీకరించిన అభ్యంతరాలను సరిచేసి 10వ తేదీన ఫైనల్ పబ్లికేషన్ విడుదల చేస్తామన్నారు. 700 మంది ఓటర్లకు పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎలక్ట్రోల్ రోల్‌ను ఇప్పటికే ఏర్పాటు చేశామని, ఒకే కుటుంబానికి చెందినవారందరు ఒకే పోలింగ్ కేంద్రంలో ఓటు వేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఎలక్షన్ కమీషన్ నుండి స్పష్టమైన ఆదేశాలు అందిన వెంటనే పోలింగ్, బూత్, నియోజక వర్గాల వారిగా ఓటర్ల జాబితా. సాఫ్ట్ హార్డు కాపీలను రాజకీయ పార్టీల ప్రతినిధులకు అందించనున్నట్లు తెలిపారు.
పోలింగ్ కేంద్రాల వివరాలు స్పష్టంగా ఉండాలని, అభ్యంతరాలు స్వీకరించి వాటిపై చర్యలు తీసుకుంటామన్నారు. ఈకార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్, జడ్పి సిఈఓ రమేశ్, డిపిఓ దేవకిదేవి, బిఆర్ఎస్ నేత మోహన్‌లాల్,కాంగ్రెస్ నేతలు అత్తు ఇమామ్,గయాస్, బిఎస్పీ తిరుపతి, వైఎస్ఆర్ నేత జగదీశ్వర్.బిఎస్పీ నేత సదన్‌లు పాల్గొన్నారు.

## సిఎస్ఆర్ నిధులతో విద్యారంగానికి మౌలిక సదుపాయాల కల్పన



మంత్రి దామోదర్ రాజనర్సింహ

**ప్రజాపక్షం/ సంగారెడ్డి :** విద్యార్థుల భవిష్యతు బలోపేతానికి విద్యాసంస్థల్లో ఆధునిక సదుపాయాలు ఉండాలని, అందుకోసం ప్రభుత్వం కృషి చేస్తోందని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ పేర్కొన్నారు. అందోల్ నియోజకవర్గం పర్యటనలో బాగంగా సోమవారం బాలికల పాలిటెక్నిక్ కళాశాలను సందర్శించారు. మంత్రి మాట్లాడుతూ విద్యార్థులు మెరుగైన విద్యతో పాటు ఆరోగ్యవంతమైన వాతావరణంలో అభివృద్ధి చెందడానికి సిఎస్ఆర్ కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయన్నారు. ప్రభుత్వ పాఠశాలలు వసతి గృహాలలో అన్ని సౌకర్యాలు కల్పించడానికి కట్టుబడి ఉన్నామని మంత్రి తెలిపారు.
విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయాలను సిఎస్ఆర్ నిదులతో 1 కోటి 48 లక్షల 22 వేల 767 రూపాల తో కొనుగోలు చేసిన వస్తువులను మంత్రి దామోదర్ రాజనర్సింహ అందించారు. జిల్లా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, ఆర్‌డిఓ పాండు. మైలాన్ కంపెనీ ప్రతినిదులు ఆనీష్, వర్గీస్, మీచెల్ డో మెనిక్ పాల్గొన్నారు.ప్రజా ప్రతినిధులు విద్యాసంస్థల ప్రిన్సిపాల్స్ అధ్యాపకులు విద్యార్థులు హాజరయ్యారు.

# బిజెపిది రైతు వ్యతిరేక ప్రభుత్వం

**ప్రజాపక్షం/అక్కన్నపేట :** కేంద్రంలో ఉన్న బీజేపీది రైతుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందని,కానీ బీజేపీది రైతు వ్యతిరేక ప్రభుత్వమని అక్కన్నపేట కాంగ్రెస్ మండలాధ్యక్షుడు జంగపెల్లి అయిలయ్య,బ్లాక్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు ముత్యాల సంజీవరెడ్డి ధ్వజమెత్తారు.సోమవారం సిద్దిపేట జిల్లా అక్కన్నపేట మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేఖర్ల సమావేశం నిర్వహించి మాట్లాడారు.కేంద్రం కావాలనే కొన్ని రాష్ట్రాలపై సవతి తల్లి ప్రేమ చూపుతోందని ఆక్షేపించారు. ఇప్పటికైనా బీజేపీ నేతలు ప్రగల్భాలు మాని ..చేతనైతే ఆ యూరియాను తెప్పించాలంటూ ఘాటుగా వ్యాఖ్యానించారు.రైతులకు యూరియా సరఫరాను నిర్ధారించడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందని నిరసిస్తూ ప్రధాని మోదీ దిష్టిబొమ్మని దహనం చేశారు.రాష్ట్రంలో బీజేపీ ఎంపీలు ఉన్నప్పటికి కేంద్రం నుంచి యూరియా తీసుకురాలేకపోతున్నారన్నారు.రైతులను రెచ్చగొట్టేలా భారత రాష్ట్ర సమితి వ్యవహరిస్తోందని విమర్శించారు.ఎరువుల సరఫరా బాధ్యత కేంద్రానిదే అని రాష్ట్రం నుంచి ఇద్దరు కేంద్ర మంత్రులున్నా రాష్ట్ర రైతాంగ గోడును మాత్రం పట్టించుకోవడం లేదన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు బుర్ర ప్రభాకర్ గౌడ్,మార్కెట్ డైరెక్టర్లు కరంటోతు రవి,యూత్ అధ్యక్షుడు పొంద్రాల దాము,చింతల బాలరాజు,బెజ్జంకి సారయ్య,చింతల మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నగరం గ్రామంలో ప్రమాద బీమా క్యాంప్

**ప్రజాపక్షం/నిజాంపేట్ :** నిజాంపేట మండల పరిధిలోని నగరం గ్రామంలో ఎస్బిఐ విడ్స్ సిఎఫ్ఎల్ హవేలీ ఘనపూర్ శాఖ ద్వారా గ్రామ పంచాయతీ సిబ్బందికి జీ పాయ్ 10 లక్షల ప్రమాద భీమా, పీఎంజెజెవై ద్వారా 2 లక్షల ప్రమాద భీమా చేయించుట జరిగిందని, అలాగే గ్రామస్తులు స్వంతంగా ప్రధాన మంత్రి జన సురక్ష భీమా యోజన సంవత్సరానికి 20 రూపాయలు, ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి భీమా యోజన సంవత్సరానికి 436 తో 2 లక్షల ప్రమాద భీమాను చేయించుకోవడం జరిగిందని పంచాయతీ కార్యదర్శి మొహమ్మద్ ఆరీఫ్ హుస్సేన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఎఫ్ఎల్ కౌన్సిలర్స్ నరేష్ కుమార్, వంశీ, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.





## శ్రీచైతన్య విద్యార్థుల హవా

**ప్రజాపక్షం/సిద్దిపేట అర్బన్ :** సిద్దిపేట అర్బన్ మండలం ఎస్‌జిఎఫ్ గేమ్స్‌లో సిద్దిపేట పట్టణంలోని శ్రీ చైతన్య సిబిఎస్ఇ విద్యార్థులు అండర్17 కబడ్డీ విభాగంలో మొదటి స్థానంలో నిలిచారు. అంతే కాకుండా శ్రీకర్,వినయ్,అశ్విక్ రెడ్డిలు జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైనారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ కె రాజశేఖర్ మాట్లాడుతూ శ్రీ చైతన్య పాఠశాలలో చదువుతోపాటు ఆటల్లో కూడా విద్యార్థులు ముందంజలో ఉంటున్నారని సంతోషం వ్యక్తం చేశారు. శ్రీ చైతన్య విద్యార్థులను అర్బన్ మండల విద్యాధికారి రాజ్ ప్రభాకర్‌రెడ్డి,జిల్లా క్రీడల అధికారి వెంకటస్వామిలు అభినందించి,బహుమతులు అందజేశారు.



## పార్టీ కోసం కలిసి పనిచేయాలి

* స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలి
* బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు

**ప్రజాపక్షం/సిద్దిపేట అర్బన్ :** బిజెపి పార్టీ కోసం కలిసి పని చేసి స్థానిక ఎన్నికల్లో సత్తా చాటాలని బిజెపి పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. సోమవారం బిజెపి సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు బైరి శంకర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు,కార్యకర్తలు ఈ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ బలపరిచిన అభ్యర్థుల గెలుపు కోసం కష్టపడి పని చేయాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న అభివృద్ధి,సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించాలని తెలిపారు. గ్రామాల అభివృద్ధి కేంద్ర ప్రభుత్వం ఇచ్చే నిధులతోనే అభివృద్ధి జరుగుతుందన్నారు. త్వరలో సిద్దిపేట జిల్లాలో పర్యటిస్తానని పార్టీ శ్రేణులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ మాజీ మున్సిపల్ చైర్మన్ గాడిపల్లి బాస్కర్,పార్టీ సీనియర్ నాయకుడు నలగామ శ్రీనివాస్, నాయకులు సింగం సత్తయ్య,బాసంగారి వెంకట్, మల్లేష్, మనోహర్, సురేష్, చంద్రం,గుండ్ల జనార్ధన్ పాల్గొన్నారు.